Licensed to post without Prepayment No. J/Nellore/003/12-14 R.N.I.No.25359/74 - PLG/NL/9-10/03
నెల్లూరు, 30.05.2014, శుక్రవారం సంపుటి : 33 సంచిక : 52 పేజీలు : 16, వెల : ₹ 5




# లాయర్

వ్యవస్థాపకులు : తుంగా రాజగోపాలరెడ్డి సంగ్రాహకులు : తుంగా శివప్రభాత్‌రెడ్డి
www.lawyerteluguweekly.com



## కోటి ఆశలతో...
# కొత్త శకం

• అపూర్వం... అపురూపం 'మోదీ' పట్టాభిషేకం

**స్వతంత్ర భారతావని చరిత్రలోనే ఇది ఒక అపూర్వమైన, అరుదైన, ఒక చరిత్రాత్మక ఘట్టం. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో కోట్లాదిమంది ప్రజల కలలు సాకారమవుతున్న వేళ, ప్రజాస్వామ్యం పల్లవించిన వేళ... దేశంలో ప్రజలు కోరుకుంటున్న ఒక నూతన శకావిర్భావానికి శ్రీకారం చుడుతున్న కమనీయ, రమణీయ దృశ్యం.**

అవినీతి అక్రమాలతో, పెట్రేగిపోతున్న అరాచకాలతో దేశం నానాటికీ కల్మష భూయిష్ట మవుతున్న నేపథ్యంలో, దేశాన్ని ప్రగతి దారి పట్టించాలనే గాఢమైన ఆకాంక్షతో మోడీ వంటి మహోన్నత నేత దేశ ప్రధాని కావడం దేశానికి ఒక చారిత్రక అవసరం కూడా. దేశానికి సేవ చేయడమంటే, భరతమాతకు సేవ చేసే భాగ్యమేనని మనసావాచా భావించే ఆ మహానేతకు ప్రజలంతా పట్టంకట్టింది అందుకే. అందువల్లే ప్రధానిగా మోడీ రాక చరిత్రాత్మకమైంది. దేశంలో సుపరిపాలన రావాలని.. సుస్థిరపాలన కావాలని,

(మిగతా 6వ పేజీలో)

నాడు పల్లె కోసం



నేడు పట్నం వాసం

## వరపుత్రుడు
# వెంకయ్యనాయుడు


ప్రగతి ప్రస్థానంలో మరో మైలురాయి

(వివరాలు 14వ పేజీలో)




## కేంద్రంలో...
# బాబుకు చుక్కెదురు?

ఆశించింది 8.. వచ్చింది 1



**నిన్నటి ఎన్నికల్లో దేశంలో హంగ్ ఫలితాలు వస్తే కేంద్రంలో మళ్ళీ చక్రం తిప్పాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు కలలు కన్నారు.**

బీజేపీకి పూర్తి మెజార్టీ రాదని, ఖచ్చితంగా తమ పార్టీ ఎంపీల మీద ఎన్డీఏ ఆధారపడి ఉండాల్సి వస్తుందని కలలు కన్నారు. మళ్ళీ కేంద్రంలో చక్రం తిప్పుతూ కోరినన్ని కేబినెట్ పదవులు, కోరుకున్న కీలకమైన శాఖలు దక్కించుకోవాలనుకున్నారు. కేంద్రంలో కీలక కేబినెట్ పదవులను దక్కించుకోవడం ద్వారా

(మిగతా 6వ పేజీలో)

## కేసీఆర్‌కు...
# షాక్

పోలవరం ఆర్డినెన్స్‌కు కేంద్ర కేబినెట్ ఆమోదం



**తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణస్వీకారం కూడా చేయలేదు. ఈలోపే కేంద్రం నుండి ఆయనకు గట్టి షాక్ తగిలింది.**

ఖమ్మం జిల్లాలో వున్న ఏడు పోలవరం ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలుపుతూ 28వ తేదీ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో కేసీఆర్ దిమ్మ తిరిగింది. ఈ ఆర్డినెన్స్‌పై రాష్ట్రపతి ఆమోదముద్ర కూడా పడిపోయింది. దీంతో దిక్కుతోచని కేసీఆర్ సీఎం కాకముందే ప్రతిపక్ష నాయకుడి మాదిరిగా

(మిగతా 6వ పేజీలో)

# వెంకయ్య వైపు... నగరం చూపు



సోమవారం దేశమంతా టీవీలకు అతుక్కుపోయింది. సాయంత్రం 6గంటల సమయంలో ఇళ్లలోనూ, రోడ్ల మీద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్‌సిడి స్క్రీన్‌లపైన అందరూ ఒకటే కార్యక్రమం చూస్తున్నారు. సాధారణంగా భారత్–పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగేటప్పుడు, లేదంటే ఇండియా ఫైనల్ మ్యాచ్ ఆడేటప్పుడు ఇలాంటి సీన్‌లు కనిపిస్తాయి. కాని సోమవారం సాయంత్రం మాత్రం భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేసే సందర్భంగా ఈ సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. అయితే దేశ ప్రజలంతా కూడా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం కోసం టీవీలు చూస్తే, నెల్లూరు జిల్లా ప్రజలు మాత్రం ఈ జిల్లాకు చెందిన బీజేపీ జాతీయ నాయకుడు యం.వెంకయ్యనాయుడు కేంద్రమంత్రిగా ప్రమాణస్వీకారం కోసం ఆయనకు కేటాయించే శాఖను తెలుసుకోవడం కోసం టీవీలు చూసారు. నరేంద్ర మోడీ కేబినెట్‌లో వెంకయ్యకు చోటుంటుందనేది జగమెరిగిన సత్యం. అయితే ఆయనకు ఏ శాఖను కేటాయిస్తారనేదానిపై ఉత్కంఠత నెలకొంది. మొదట రైల్వేశాఖ అన్నారు. తర్వాత వ్యవసాయ శాఖ ఇస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. చివరకు ఆయనకు పార్లమెంటరీ వ్యవహారాలు, పట్టణాభివృద్ధి శాఖ ఖరారైంది.

వెంకయ్యకు ఏ పదవి ఇచ్చినా దాని స్థాయిని పెంచి ఆ పదవికే వన్నెతెస్తాడనే పేరుంది. 1999లో వాజ్‌పేయి కేబినెట్‌లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ బాధ్యతలు చేపట్టిన ఆయన తన పనితీరు ద్వారా ఆ పదవికి వున్న విలువను చాటాడు. కేంద్రమంత్రిగా ఎన్డీఏ హయాంలోనే ఆయన జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసారు. ఆయన కేంద్రమంత్రిగా వున్నప్పుడు ప్రతి మూడు నెలలకోసారి జిల్లాలో కేంద్రమంత్రులను తీసుకొచ్చి ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమం పెట్టారు.

పదేళ్ల తర్వాత మళ్ళీ వెంకయ్య కేంద్రమంత్రి అయ్యారు. ఇప్పుడు పట్టణాభివృద్ధి శాఖ ఆయన చేతిలో వుంది. చాలా కీలకమైన శాఖ. నెల్లూరు ఆయన సొంతూరు. ఇక్కడే చదివి ఇక్కడే పెరిగాడు. నెల్లూరు పట్టణం నుండి నగరంగా ఎదిగినా సమస్యలు మాత్రం పల్లెటూర్లలో ఉన్నట్లే ఉన్నాయి. గడచిన మూడేళ్లలో ఆనం సోదరుల హయాంలో అభివృద్ధి పనులు కొంతవరకు జరిగాయి. నెల్లూరులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పెండింగ్‌లోనే వుంది. రోడ్లు, డ్రైనేజీ వంటి సదుపాయాలను విస్తరించడంతో పాటు మురికివాడల అభివృద్ధికి ప్రత్యేక చొరవచూపాల్సి వుంది. నెల్లూరుతో పాటు కావలి, గూడూరు, నాయుడుపేట, సూళ్లూరుపేట, బుచ్చి, ఆత్మకూరు, కోవూరు వింజమూరు వంటి పట్టణాలు ఆయన సారథ్యంలో అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నాయి.

# పోరాడే తత్వమే నిలబెట్టింది



***భారత ప్రధాని నరేంద్ర మోడీ చెపుతున్న ఆశావాదం ఇప్పుడు బాగా వెలుగులోకి వచ్చింది. అయితే దీనిని చాలామంది ఎప్పటి నుండో ఆదరిస్తున్నారు. అయితే వారిలో వున్న ఆశావాదం వారి మనసులకే పరిమితమైపోతే నరేంద్ర మోడీ ఆశావాదం దేశవ్యాప్తంగా అందరిలో స్ఫూర్తినింపింది.***

ఇలా తన రాజకీయ ప్రస్థానంలో ఎప్పటికప్పుడు ఆటుపోట్లు ఎదురవుతున్నా, ఎన్నో సమస్యలు చుట్టుముడుతున్నా ఏరోజూ నిరాశను దరి చేరనీయక ఏరోజుకైనా తను అనుకున్న గోల్‌ను కొట్టి తీరాలని కసిగా పనిచేసిన నాయకుడే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. ఈరోజు మన నెల్లూరు గ్రామీణ శాసనసభ్యుడు. ఈరోజు రాజకీయాలలోకి చాలామంది ఉరుముల్లేని పిడుగుల్లా వచ్చిపడుతున్నారు. కోట్లు వెదజల్లి మొదట సీట్లు, ఆ తర్వాత ఓట్లు పట్టేసి ప్రజాప్రతినిధులైపోతున్నారు. కాని దీనికి పూర్తి విరుద్ధంగా కేవలం రాజకీయాలలో శ్రమను నమ్ముకుని ఎమ్మెల్యే అయినవాడు శ్రీధర్‌రెడ్డి. వీధుల్నే పోరాట వేదికలుగా చేసుకుని పాతికేళ్లుగా సుదీర్ఘపోరాటం చేస్తూ శాసనసభ్యుడిగా ప్రజల కోసం శాసనసభలో పోరాడాలన్న తన కలను నిజం చేసుకున్న నాయకుడు.

సంగం మండలం పడమటపాలెంకు చెందిన కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి విద్యార్థి దశలోనే రాజకీయాలను వంటబట్టించుకున్నారు. ఏబివిపి విద్యార్థి నాయకుడిగా పనిచేసిన ఆయన, సమస్యలపై పోరాటం చేయడం, క్రమశిక్షణగా నడుచుకోవడం అక్కడ నుండే నేర్చుకున్నాడు. వి. హెచ్.హనుమంతురావు శిష్యుడిగా కాంగ్రెస్‌పార్టీలో చేరిన ఆయన వివిధ విభాగాలలో పనిచేసారు. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో కర్నాటక ప్రభుత్వం చేపట్టిన ఆల్‌మట్టిడ్యాం ఎత్తు పెంచడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేసాడు. ఆస్థి పన్నుల పెంపు మీద, కరెంట్ ఛార్జీల మీద... ఇలా కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్న పదేళ్లలో ఎన్నో ఉద్యమాలు చేయడం ద్వారా ప్రజానాయకుడిగా గుర్తింపు పొందాడు. 1999లో దివంగత మహానేత డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి అనుచరుడిగా ముద్రపడి ఆయన అడుగుజాడల్లో నడిచారు. అయితే 1999, 2004, 2009... ఈ మూడు ఎన్నికల్లో ఆయన టికెట్ ఆశించినా దక్కలేదు. 2009లో అయితే నెల్లూరు నగర టిక్కెట్ వచ్చినట్లే వచ్చి చేజారింది. అయినా ఆయన నిరాశ చెందలేదు. వై.యస్.నే నమ్మాడు. 2009సెప్టెంబర్‌లో వై.యస్. మరణం తర్వాత ఆయన కుమారుడు జగన్‌ను నమ్ముకున్నాడు. జగన్‌తో పాటే కాంగ్రెస్ నుండి బయటకొచ్చాడు. జగన్ పెట్టిన వైకాపాకు జిల్లాలో మూలస్థంభంగా నిలిచాడు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని లక్ష్యంగా చేసుకుని కష్టపడ్డాడు. నియోజకవర్గంలో ఆయన ఎక్కని గడప లేదు... పలుకరించని ప్రజలు లేరు. ఆ విధంగా నియోజకవర్గంలో పాతుకుపోయి ఈరోజు బంపర్‌మెజార్టీతో గెలిచాడు. సీమాంధ్రలోనే అత్యంత తక్కువ ఖర్చుతో ఎమ్మెల్యేగా గెలిచిన వారెవరైనా ఉన్నారంటే అది కోటంరెడ్డే! పనిచేసే వాడికి, పోరాటాలు చేసేవాడికి డబ్బుతో అవసరం లేదని తన గెలుపు ద్వారా ఆయన చాటి చెప్పగలిగాడు.

# సీమాంధ్రులంతా జై.. నెల్లూరులో మాత్రం నై..!

## జిల్లాలో 'దేశం' ఓటమికి కారణాలెన్నో!









***నెల్లూరుజిల్లాను రాజకీయ రాజధాని అంటుంటారు. ఇక్కడ రాజకీయాలే చాలా భిన్నంగా ఉంటాయి. ఎప్పుడు ఎలాంటి ఫలితం వస్తుందో వూహించేటట్లు కూడా ఉండదు. 2009 ఎన్నికల్లో ఈ జిల్లాలో కాంగ్రెస్ కంటే తెలుగుదేశంకే ఒక సీటు అదనంగా వచ్చింది. కాని అధికారం మాత్రం కాంగ్రెస్‌కే వచ్చింది.***

ఈ ఎన్నికల్లో జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఏడు సీట్లను గెలుచుకుంటే అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం మూడంటే మూడు సీట్లతోనే సరిపెట్టుకుంది. సీమాంధ్రలో కడపజిల్లా తర్వాత వైకాపాకు బలంగా సీట్లు వచ్చింది నెల్లూరు జిల్లాలోనే! వైకాపా ఇన్ని సీట్లు గెలవడం వెనుక కారణం ఆ పార్టీ కేడర్ కొంత బలంగా ఉండడంతో పాటు తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల ఎంపిక లోపాలు! కొన్ని సీట్లను స్వయంగా తెలుగుదేశమే వైకాపాకు అప్పగించినట్లయ్యింది.

నెల్లూరురూరల్ సీటు బీజేపీకిస్తే ఓడిపోతుందని అందరూ చెబుతున్నా ఆ పార్టీకే ఇచ్చేసారు. దీంతో జిల్లా నుండి వైకాపా ఖాతాలో మొదటి సీటుగా ఇది చేరింది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ పోటీ చేసివుంటే పరిస్థితి ఇంకోరకంగా వుండేది. సులభంగా మాత్రం వైకాపా గెలిచివుండేది కాదు. నెల్లూరు నగరం సీటును మాత్రం అంతర్గత కుమ్ములాటల కారణంగా ఓడిపోయారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మధ్యలో సర్వేపల్లిని వీడకుండా దానినే పట్టుకుని వుంటే ఖచ్చితంగా గెలిచి ఉండేవాడు. ఆయన నెల్లూరు రూరల్ సీటుపై దృష్టిపెట్టి చివరి నిముషం వరకు సర్వేపల్లిని పట్టించుకోలేదు. కాని నెల్లూరు రూరల్ బీజేపీకివ్వడంతో ఆయనకు సర్వేపల్లి తప్పలేదు. చివరి నిముషంలో వచ్చినా అక్కడ గట్టిగా పోరాడాడు. ప్రత్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ముచ్చెమటలు పట్టించాడు. అదే సోమిరెడ్డి అసలు సర్వేపల్లినే వదిలి పెట్టకుండా వుండుంటే పరిస్థితి తిరగబడి కూడా వుండొచ్చు. సూళ్లూరుపేట, గూడూరులలో అభ్యర్థుల మార్పు తిరగబడి ఫలితాలు కూడా తలక్రిందులయ్యాయి. సూళ్లూరుపేటలో పరసా రత్నంను మార్చి కొత్తవారికి అవకాశమిచ్చి ఉండాలి. కాని పరసానే పెట్టడంతో ఆయనపై వ్యతిరేకత ప్రభావం చూపింది. అలాగే గూడూరులో బల్లి దుర్గాప్రసాద్‌ను మార్చకూడదు. అతనినే పెట్టి వుంటే గెలిచుండేవాడు. ఇక ఆత్మకూరు సీటు చేజేతులా పోగొట్టుకున్నదే! మేకపాటి గౌతం రెడ్డి ముందు గూటూరు కన్నబాబు సరిపోలేదు. కనీసం ఆనం రామనారాయణరెడ్డి గట్టిపోటీ ఇచ్చివున్నా త్రిముఖ పోటీ జరిగేది. కాని ఆయన చివర్లో చేతులెత్తేయడంతో కాంగ్రెస్ కేడర్ అంతా కూడా గౌతం వైపు చేరిపోయింది. దాంతో ఆయన భారీమెజార్టీతో గెలిచాడు. ఈ సీటు విషయంలో చంద్రబాబు ముందే జోక్యం చేసుకుని గట్టి అభ్యర్థిని నిలబెట్టి వుంటే పరిస్థితిలో మార్పుండేది. కావలి సీటును తెలుగుదేశం పార్టీ కొద్ది తేడాతో కోల్పోయింది. జిల్లాలో కాంగ్రెస్ కేడర్ ఎక్కువగా తెలుగుదేశం వైపు వెళితే ఆత్మకూరు, కావలిలలో వైకాపా వైపు మళ్లింది. కావలి పట్టణంలో వంటేరు వేణుగోపాలరెడ్డి, గ్రంధి యానాదిశెట్టి లాంటి వారు వైకాపాలోకి వెళ్లడం తెలుగుదేశంను దెబ్బ కొట్టింది. వాళ్లను ముందే టీడీపీలోకి లాక్కుని వుంటే ఇక్కడ ఫలితంలో తేడా ఉండేదేమో!

మొత్తానికి అభ్యర్థుల ఎంపిక విషయంలో తెలుగుదేశం అధిష్టానం కొంత జాగ్రత్తపడి వుంటే ఖచ్చితంగా మరో రెండు సీట్లన్నా పెరిగేవి. ఇంకో రెండు సీట్లు పెరిగితే నెల్లూరు లోక్‌సభ కూడా తెలుగుదేశం ఖాతాలోనే చేరి ఉండేది.

Our Best Wishes to
లాయర్
TELUGU WEEKLY
on its 33rd Anniversary

MGB

M G BROTHERS AUTOMOBILES PRIVATE LIMITED
M G BROTHERS INDUSTRIES PRIVATE LIMITED
Head Office : NELLORE
Dealers for : Bajaj, TAFE, Chevrolet, TELCON, HPCL & Real Estates

వారం వారం అక్షర సమరం చేస్తూ
ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్న
లాయర్ వారపత్రిక
జూన్ 5, 2014న 34వ యేట అడుగిడుతున్న
ఆనంద సమయంలో శుభాకాంక్షలతో...





Schools | Professional Colleges
Junior Colleges | Civil Services
Co-programme



Dr. P. Narayana
Founder and Chairman

SRAMAYEVA JAYATHE
THE NARAYANA GROUP
NARAYANA
GROUP OF EDUCATIONAL INSTITUTIONS




## అడవిగాచిన వెన్నెల

భారతదేశంలో జనాలకు దేవుడి సెంటిమెంట్ ఎక్కువ. తిరుమల స్వామి అంటే తెలుగు ప్రజలకు ఎన లేని భక్తి. జగన్ తిరుమలకు వెళ్ళి నప్పుడు చెప్పులు ధరించడాన్ని తెలుగు ప్రజలు జీర్ణించుకోలేక పోయారు. ఆయన తల్లి బైబిల్ పట్టుకుని తిరుగుతుంటే హిందువు లలో అభద్రతాభావం వచ్చింది. జగన్ గెలిస్తే హిందూ పవిత్రాలయా లకు హాని కలుగుతుందని భావిం చారు. అందుకే జగన్‌పై కన్నెర్రజేసి చంద్రబాబుకు అధికారం అప్పగిం చారు. వైకాపాలో కొందరు గెలి చినా వారి గెలుపు అడవికాచిన వెన్నెలే అయ్యింది.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

## చట్టాలనే మార్చాలి

భారతదేశంలో పలు సమ స్యలు నెలకొనడానికి మన చట్టాలే ప్రధాన కారణం. మన రాజ్యాం గంలో పనికిమాలిన చట్టాలు కొన్ని ఉన్నాయి. వీటివల్ల సమాజానికి నష్టం తప్పితే లాభంలేదు. ఆర్థిక దోపిడీలు, నేరాలు పెరగడానికి సహకరించే ఈ చట్టాలను నేటి ఎన్డీఏ ప్రభుత్వమైనా మార్పు చేయాల్సి వుంది.

టి.సి.కొండారెడ్డి, లింగముద్రం.

## నొప్పి తెలుస్తోంది...

వైకాపా ప్రతిపక్షంలోకి పోవ డంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు టీడీపీ వైపుకు దూకుతున్నారు. ఒకప్పుడు జగన్ ఇతర పార్టీలను పెట్టిన కష్టాలు ఇప్పుడు ఆయన అనుభవి స్తుండడంతో నొప్పి తెలిసొస్తుంది.

జె.యస్.కృష్ణ, నెల్లూరు.

## శభాష్... వెంకయ్య

ఒకే పార్టీని, ఒకే సిద్ధాంతాన్ని నమ్ముకున్న వారు ఎప్పటికైనా బాగు పడతారనేదానికి బీజేపీ జాతీయ నాయకులు, కేంద్రమంత్రి యం. వెంకయ్యనాయుడు ఓ ఉదా హరణ. ప్రజాబలం లేకపోయినా ఈరోజు రెండోసారి కేంద్రమంత్రి కాగలిగాడంటే పార్టీ పట్ల ఆయన చూపిన నిబద్ధతే కారణం. పార్లమెం టరీ వ్యవహారాలతో పాటు పట్ట ణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్య తలు తీసుకున్న వెంకయ్య నాయుడు తన నెల్లూరు జిల్లా అభి వృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి.

తూమాటి కృష్ణమోహన్‌రెడ్డి, నెల్లూరు.

## 'ప్రభా'తం

మోడీ!..మోడీ!..మోడీ!..దేశమంతటా మారుమ్రోగిపోతున్న ఈ రెండక్షరాల పేరు భారతీయుల గుండెల్లో ఒక మంత్రంగా ప్రతిధ్వనిస్తోంది. యావద్భారత దేశంలోని ప్రజల కలలకు ప్రతిరూపమైన మోడీ దేశప్రధానిగా పట్టాభిషిక్తుడు కావడంతో ప్రజల్లో ఎనలేని సంతోష సంరంభాలు వ్యక్తమవుతున్నాయి.

చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను అధిగమించి, దేశ ప్రధానిగా పదవిని అధిష్టించేదాకా ఆయన జీవితయానంలో ప్రతి అడుగూ ఆయనకో సవాల్‌గానే నిలిచింది. అన్ని సవాళ్ళనూ ఎదుర్కొంటూ, తన అపారమైన దీక్షాదక్షతలతో మోడీ..అప్రతిహతంగా ముందుకు సాగుతూనే వున్నారు. ఆయన ప్రధాని కావడంతో దేశంలో నవశకానికి నాంది పలికినట్లయింది. కోట్లాది మంది భారతీయుల ఆశాజ్యోతిగా వెలుగొందుతూ దేశానికి సారధ్యం వహించేందుకు మోడీ కంకణ బద్ధులు కావడం.. ఆయనకే కాదు, వాస్తవానికి దేశానికే ఒక అపూర్వ అవకాశం. దేశానికి సేవ చేయడమంటే సాక్షాత్తూ భరతమాతకు సేవ చేసే భాగ్యమేనంటూ ఎంతో వినమ్రంగా చెప్పిన మహోన్నత నేత ఆయన. అఖండ భారతావనిని పాలించే మహానేతకు వుండాల్సిన సద్గుణాలు, సదాశయాలన్నీ ఆయనలో పుష్కలంగా వున్నాయి. వ్యక్తిత్వంలో మంచితనం, నిజాయితీ, సమాజపరంగా బాధ్యత, రాజకీయపరంగా రాజనీతిజ్ఞత.. ఎంతటి పెను సవాళ్ళనైనా దీటుగా ఎదుర్కొనే సత్తా.. దేశాభ్యున్నతే ధ్యేయంగా, ప్రజల కలలను సాకారం చేయడమే పరమావధిగా భావించే నేత ఆయన. అన్నిటికీ మించి అణు వణువునా దేశభక్తి.. దైవభక్తి మూర్తీభవించిన రూపమే మోడీ అంటే. అందుకే, ఇవాళ దేశప్రజలం దరూ ఆ మహానాయకుని సారధ్యంలో దేశం ఇక ప్రగతి పథంలో పురోగమిస్తుందని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. సుపరిపాలన.. సుస్థిర పాలన ఆయన నేతృత్వంలోనే సాధ్యమవుతుందనే గట్టి నమ్మకంతో ప్రజలున్నారు. అయితే, ఇప్పటికే దేశంలో వేళ్లూనుకుపోయిన అవినీతి, అక్రమాల వటవృక్షం చిన్నదేమీ కాదు. ఎక్కడ చూసినా పేరుకుపోయిన స్వార్థం మంచికీ, మానవత్వానికీ నిలువునా పాతర వేస్తున్నాయి. సామాన్య ప్రజల జీవితాలను నిరంతరం సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తున్నాయి. దేశంలో ఇప్పుడు ప్రగతి రథ చక్రాలకు అడుగడుగునా అడ్డంకిగా నిలిచేందుకు సవాలక్ష సమస్యలు సిద్ధంగా వున్నాయి. అవే పెను సవాళ్ళుగా నిలవబోతున్నాయి. గల్లీ నుంచి ఢిల్లీ దాకా అవినీతి జాడ్యం పెరిగిపోయి, దేశం కుంభకోణాలకు నిలయంగా మారిన దుస్థితి. దేశవ్యాప్తంగా అనేకరకాల కుంభకోణాలు, నేరసామ్రాజ్యాలూ విస్తరిస్తున్న పరిస్థితి. ఇంకోవైపు పొంచివున్న ఉగ్రవాదం.. ప్రబలిపోతున్న అరాచకవాదం.. వ్యవస్థలో పెచ్చరిల్లుతున్న అన్యాయాలూ..అక్రమాలూ..కోకొల్లలు. ఇదిలావుంటే, అమ్మబోతే అడవి..కొనబోతే కొరివి అన్నట్లుగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి ఎదిగిపోయి, ధరలను నియంత్రించే నాథులు లేక.. మండిపోతున్న ధరలతో సామాన్యుడు విల విల లాడుతున్న దయనీయ పరిస్థితి. ఆరుగాలం కష్టించి పనిచేసే రైతన్నలకు కనీస సదుపాయాలు లేకపోవడంతో, సేద్యం వ్యయభరితంగా మారిపోయింది. అటు నీటిపారుదల వ్యవస్థ, ఇటు విద్యుత్ రంగం రెండింటి నిర్వహణా అస్తవ్యస్తంగానే వుండడంతో, రైతన్నలు అష్టకష్టాలూ పడి పంటలు పండించినా చివరికి గిట్టుబాటు ధరలు లేక అన్నదాతలు తీవ్ర నిరాశతో కాలం వెళ్ళదీస్తున్నారు. వ్యవసాయ ప్రధానమైన దేశంలో, రైతన్నలు అప్పుల ఊబిలో కూరుకునిపోతుండడం, కుటుంబాలను పోషించుకోలేక కన్నీటి కాపురాలు చేస్తున్న దయనీయ స్థితి. దేశంలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం కావడం, అటు వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగాలతో పాటు అత్యంత ప్రాధాన్యత వున్న విద్యా-వైద్య రంగాలు ఆశించిన స్థాయిలో ప్రగతిని సాధించలేక చతికిలబడిపోయిన దీన స్థితి. గ్రామాభ్యుదయమే దేశాభ్యున్నతికి మూలమని అందరికీ తెలిసినప్పటికీ, గ్రామాల్లో, మారుమూల పల్లెల్లో పేరుకు పోయివున్న సమస్యలు అన్నిన్ని కావు. మంచినీరు, మంచి రోడ్లు, విద్యావైద్య సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు వంటి ప్రాథమిక సౌకర్యాల కల్పనలోనూ ఆశించిన అభివృద్ధి లేక, ఎక్కడి సమస్యలు అక్కడనే పేరుకునిపోయి వున్న దుస్థితి. మరోవైపు, మహిళలకు రక్షణ లేకపోవడం, మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు, అత్యా చారాలు, హత్యలు పెరిగిపోతుం డడం, మహిళాభ్యున్నతికి వున్న పథకాలు ఆచరణకు నోచుకోక పోతుండడం, బడుగు బలహీనవర్గాల ప్రజలకు రక్షణ లేకపోతుండడం, సామాన్య ప్రజలకు సరైన విద్యావ కాశాలు, యువతకు ఉద్యోగావకాశాలు లేక విద్యార్థులు, యువకుల్లో నిర్లిప్తత, నిస్తేజం ఆవరించడం...ఇలా ఏ రంగాన్ని కదిలించినా నిరాశే వెల్లువుకుతోంది. ఇన్నాళ్లు అనేకరకాలైన ప్రగతి పథకాలు ముందుకు సాగుతున్నట్లు అనిపించినా..అవి ఆచరణలో కొయ్యగుర్రం మీద స్వారీలా తయారవడంతో, ఆశించిన అభివృద్ధిని సాధించలేక, దేశం పరిస్థితి అయోమయంలో పడిపోయింది. ఈ పరిస్థితులన్నిటినీ కొత్త ప్రభుత్వం చక్కదిద్దాల్సివుంది. అంతేకాదు, దేశాభ్యున్నతికి ఎంతో కీలకమైన రక్షణ రంగం, విదేశీరంగం, వాణిజ్య రంగం, నదుల అనుసంధానం, పారిశ్రామి కీకరణ, శాస్త్ర సాంకేతిక రంగాల్లోనూ మరింత ప్రగతిని సాధించేందుకు మోడీ సారధ్యంలోని ప్రభుత్వం ఎప్పటికప్పుడు కీలకమైన, సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాల్సివుంటుంది. దేశంలో ఇన్నాళ్లు జటిలంగా వున్న ఇలాంటి ఎన్నో సమస్యలని మోడీ తన ప్రజ్ఞాపాటవాలతో, దృఢదీక్షతో అధిగమిస్తారనే అచంచల విశ్వాసం ప్రజలకు వుంది. ఎన్ని పెనుసవాళ్లు ఎదురైనా మొక్కవోని దీక్షతో, దేశాభ్యు న్నతే ధ్యేయంగా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మోడీ సారధ్యంలో కొత్త ప్రభుత్వం నవశకానికి నాందిపలుకుతూ, నూతనోత్సాహంతో ముందుకు సాగుతుందని ఆశిద్దాం!



### ఇక సవాళ్ళతో సవారీ...

దేశంలో ఇప్పుడు ప్రగతి రథ చక్రాలకు అడుగడుగునా అడ్డంకిగా నిలిచేందుకు సవాలక్ష సమస్యలు సిద్ధంగా వున్నాయి. అవే పెను సవాళ్ళుగా నిలవబోతున్నాయి. అన్ని సవాళ్లను నిబ్బరంగా ఎదుర్కొనేందుకు నూతన ప్రధాని నరేంద్ర మోడీ సమాయత్తమవుతున్నారు.

## 'అంతర్'జాతీయం

- మాజీప్రధాని మన్మోహన్‌సింగ్ మోతీలాల్ నెహ్రూ రోడ్డులోని కొత్త నివాసానికి చేరుకున్నారు. పదేళ్లపాటు ప్రధానిగా ఆయన 7, రేస్‌కోర్స్‌రోడ్‌లోని నివాసంలో వున్నారు.
- క్రైస్తవులు, ముస్లింలు, యూదులు ఒకరినొకరు గౌరవించుకుంటూ ప్రేమాను రాగాలతో అన్నదమ్ముళ్లలాగా, అక్కచెల్లెళ్ల మాదిరిగా పనిచేయాలని పోప్ ఫ్రాన్సిస్ ఉద్బోధించారు. మే 26వ తేదీన జెరూసలేంలో అల్-అక్సామసీదు ప్రాంగణంలో గ్రాండ్‌మఫ్తీతో సమావేశమైన ఆయన ముదుమతాల వారు కూడా శాంతి సామరస్యం కోసం పాటుపడాలని అభ్యర్థించారు.
- తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత అక్రమాస్తుల కేసు విచారణను పదిరోజుల పాటూ నిలిపివేస్తూ సుప్రీంకోర్టు మే 26వ తేదీన ఉత్తర్వులిచ్చింది.
- ఎనిమిది గంటల్లో 80మంది నర్సులతో 8675మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం ద్వారా దుబాయ్ ఆరోగ్యసంస్థ గిన్నీస్‌రికార్డు కెక్కింది.
- 1999లో వాజ్‌పేయి హయాంలో పడిన బాట నుండే నరేంద్ర మోడీతో కలిసి ప్రయాణాన్ని కొనసాగిస్తానని పాకిస్థాన్ ప్రధానమంత్రి నవాజ్‌షరీఫ్ పేర్కొన్నారు. ఢిల్లీలో మోడీ ప్రమాణస్వీకారానికి వచ్చే ముందు ఆయన లాహోర్‌లో విలేకరులతో మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య అపనమ్మకాలు తొలగిపోయి స్నేహసంబంధాలు మెరుగుపడాలన్నారు.
- సుప్రీంకోర్టు నిర్దేశాలకు అనుగుణంగా నల్లధనం వెలికితీతకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీన్యాయమూర్తి జస్టిస్ ఎం.బి.షాను ఈ బృందానికి ఛైర్మెన్‌గా నియమించింది.
- కేంద్రంలో కొత్త సర్కార్ వచ్చిన నేపథ్యంలో అటార్నీజనరల్ గులామ్ ఎస్సాజి వాహనవతి, సొలిసిటర్ జనరల్ పరాశరన్‌లు తమ పదవులకు రాజీనామాలు చేసారు.
- భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారానికి అమెరికా మీడియా విస్తృత ప్రచారం కల్పించింది. సార్క్ దేశాధినేతలను మోడీ తన ప్రమాణస్వీకారానికి పిలవడాన్ని అన్ని అమెరికా పత్రికలు ప్రశంసించాయి. ఓ చాయ్‌వాలా కుమారుడు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాని కాగలిగాడంటూ 'ది వాల్‌స్ట్రీట్ జర్నల్' పొగిడింది.

## వార్త వ్యాఖ్య

వార్త :- రాష్ట్రాల అభివృద్ధికి పాటుపడదాం.
- ఏపిఎన్‌జిఓ, టిఎన్‌జిఓ నేతల పిలుపు.

**వ్యాఖ్య :-** *తెలంగాణ సరే, సీమాంధ్ర అభివృద్ధికి పాట్లు పడక తప్పదు.*

వార్త :- ఎన్నికల్లో బాగా పనిచేసారు. - కలెక్టర్లతో సిఎస్.

**వ్యాఖ్య :-** *ఇదే పనితీరు మిగతా విషయాల్లో కూడా చూపిస్తే ఎంతో బాగుండు!*

వార్త :- విభజనలో అన్యాయాన్ని కేంద్రమే సరిదిద్దాలి. - చంద్రబాబు.

**వ్యాఖ్య :-** *మనం చేతులెత్తేసినట్లేనా?*

వార్త :- పార్టీ ఫిరాయింపులు నీవు నేర్పిందే!
- జగన్‌పై విరుచుకుపడ్డ రఘువీరా.

**వ్యాఖ్య :-** *ఎవరు నేర్చుకున్నా ఆది గురువు మీ కాంగ్రెస్‌పార్టీయే లేండి!*

వార్త :- ఆంధ్రాలో తక్షణం హైకోర్టు ఏర్పాటు చేయాలి.
- సీమాంధ్ర న్యాయవాదుల ఐకాస.

**వ్యాఖ్య :-** *హైదరాబాద్‌లో వుంటే రోజూ తన్నుకోవాల్సి వస్తుందనా?*

వార్త :- నల్లధనంపై రణం. - ప్రధాని మోడీ తొలి నిర్ణయం.

**వ్యాఖ్య :-** *ఆయన పదవీకాలం ముగిసేనాటికన్నా నల్లధనం వెనక్కివస్తుందో లేదో?*

వార్త :- సామాన్యులకు చేరువలో విమానయానం.
- కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు.

**వ్యాఖ్య :-** *పల్లెవెలుగు బస్సుల్లాగా పల్లె వెలుగు విమానాలను కూడా ఏర్పాటు చేస్తారా?*

వార్త :- న్యాయానికీ కులం ఉంది.
- చుండూరు కేసు కోర్టు తీర్పుపై కల్యాణరావు ఆవేదన.

**వ్యాఖ్య :-** *ఇంకా లోతుకు వెళితే మతం కూడా ఉంది.*

వార్త :- పోలవరంపై పోరాడుతాం. - కేసీఆర్.

**వ్యాఖ్య :-** *మీకు సీఎం పోస్ట్ కంటే ప్రతిపక్షనేత పోస్ట్ కరెక్ట్.*



# Dr. SRK. (EM) HIGH SCHOOL

**Magunta Layout, Nellore - 3. Phone: 2325199**

**(Recognised by the Govt. of A.P)**

**ఉత్తమ ఉపాధ్యాయుల, విద్యార్థుల మేలి కలయిక**

## 2014 MARCH SSC RESULTS

| S.No. | Name of Student | Grade |
|---|---|---|
| 1. | E.Veekshana Viola | 10.0 |
| 2. | B.Konda Ashish Rajakumar | 10.0 |
| 3. | N.Sravanthi | 10.0 |
| 4. | P.Alekhya | 9.8 |
| 5. | P.Chethanasai | 9.8 |
| 6. | T.Janwitha | 9.8 |
| 7. | K. Prajwala | 9.8 |
| 8. | K.Deepika | 9.8 |
| 9. | K.Gokul Sampreeth | 9.8 |
| 10. | S.Waseem Fahad | 9.8 |
| 11. | P.Kusuma | 9.8 |
| 12. | K.Sukumar | 9.8 |
| 13. | S.K.KeerthiPriya | 9.8 |
| 14. | K.Bheemanagasai | 9.8 |
| 15. | K.Mohanakrishnaveni | 9.8 |
| 16. | K.Jahnavi | 9.8 |
| 17. | N.SuryaTejaswini | 9.7 |
| 18. | D.Sai Sriranjitha | 9.7 |
| 19. | Y.Himaja | 9.7 |
| 20. | K.Jahnavi | 9.7 |
| 21. | M.Sai Sumanth Yadav | 9.7 |
| 22. | G.Sai Sarath | 9.7 |
| 23. | D.Tejaswini | 9.7 |
| 24. | D.Hari Kiran | 9.7 |
| 25. | M.Thanvika | 9.7 |
| 26. | K.Jahnavi | 9.5 |
| 27. | T.Sandhya | 9.5 |
| 28. | S.Abdul Rasheed | 9.5 |
| 29. | T.Sai Kumar | 9.5 |
| 30. | K.Vishnu Vardhan | 9.5 |
| 31. | Gunupudi Venkata Ritvik | 9.5 |
| 32. | M.Sabriya | 9.5 |
| 33. | G.Srinath | 9.5 |
| 34. | M.Dhanushya | 9.5 |
| 35. | D.Chandana | 9.5 |
| 36. | C.N.S.Rishwanth | 9.5 |
| 37. | M.B.Mohith Reddy | 9.5 |
| 38. | K.Supriya | 9.5 |
| 39. | C.Bhargavi | 9.5 |
| 40. | E.Rajeswari | 9.3 |
| 41. | V.Bhanuprakash Varma | 9.3 |
| 42. | C.Sai Chaitanya | 9.3 |
| 43. | B.Nikhila | 9.3 |
| 44. | G.Sreeja | 9.3 |
| 45. | K.Venkatesh | 9.3 |
| 46. | TVSAL Divyasree | 9.3 |
| 47. | B.NaveenKumar | 9.3 |
| 48. | R.Prudhvi | 9.3 |
| 49. | K.Manoj Kumar | 9.3 |
| 50. | S.Penchala Karthik | 9.3 |
| 51. | S.V.Mounika | 9.3 |
| 52. | N.Sowmya | 9.3 |
| 53. | N.Muni Babitha | 9.3 |
| 54. | M.Chandrika | 9.3 |
| 55. | K.RajKumar | 9.3 |
| 56. | M.N.Hareesh | 9.2 |
| 57. | K.Hari Chandana | 9.2 |
| 58. | T.Rajendra Prasad | 9.2 |
| 59. | P.Srilakshmi | 9.2 |
| 60. | T.SCB Lalithya | 9.2 |
| 61. | B.Prathyusha | 9.2 |
| 62. | T.Snehasindhu | 9.2 |
| 63. | K.M.Sai Ganesh | 9.2 |
| 64. | M.Mani Bhargav | 9.2 |
| 65. | A.Satya Girish | 9.2 |
| 66. | P.Jayanth | 9.2 |
| 67. | K.Naga Snehitha | 9.2 |
| 68. | N.Lakshmi Karthik | 9.2 |
| 69. | U.Sreeharichandana | 9.0 |
| 70. | P.Sasank | 9.0 |
| 71. | A.S.RajPrudhvi | 9.0 |
| 72. | M.Mamatha | 9.0 |
| 73. | E.L.HariChandana | 9.0 |
| 74. | KSL.Kanthi Kumar | 9.0 |
| 75. | R.Akshay | 9.0 |
| 76. | T.Siva Kumar | 9.0 |
| 77. | P.S.P.AsrithaLakshmi | 9.0 |
| 78. | A.Susrutha | 9.0 |
| 79. | M.Nikhila | 9.0 |
| 80. | Y.Navya Reddy | 9.0 |
| 81. | D.Yamini | 8.8 |
| 82. | D.Pavan Kumar | 8.8 |
| 83. | R.Pooja Devi | 8.8 |
| 84. | G.Archanna | 8.8 |
| 85. | Y.Lakshmi Mayuri | 8.8 |
| 86. | P.Sai Ramya | 8.8 |
| 87. | A.Manaswini | 8.8 |
| 88. | G.Rishitha Choudary | 8.7 |
| 89. | M.Ramyasri | 8.7 |
| 90. | T.Prabodh Teja | 8.7 |
| 91. | U.Chetan Krishna | 8.7 |
| 92. | T.Vishnu Vardhan | 8.7 |
| 93. | D.T.Madhu | 8.7 |
| 94. | G.Haswanth | 8.7 |
| 95. | A.Priyadarshini | 8.7 |
| 96. | G.Bhanu Prakash | 8.7 |
| 97. | K.Amulya | 8.5 |
| 98. | T.Yasaswini | 8.5 |
| 99. | C.Harshitha Shainy | 8.5 |
| 100. | E.Sai Vishnu | 8.5 |
| 101. | K.Thanmayi | 8.5 |
| 102. | P.Haneesh | 8.5 |
| 103. | M.Vaishnavi | 8.5 |
| 104. | G.Manish | 8.5 |
| 105. | T.S.S.S.Madhav | 8.5 |
| 106. | L.Sai Tripura | 8.5 |
| 107. | C.Sandeep | 8.3 |
| 108. | P.Charitha | 8.3 |
| 109. | S.Sai Nikitha | 8.3 |
| 110. | P.S.Vandana | 8.3 |
| 111. | T.Lakshmi Monika | 8.3 |
| 112. | D.Meghana | 8.3 |
| 113. | B.Kalyani | 8.3 |
| 114. | G.Pranathi | 8.2 |
| 115. | D.Vaishnavi | 8.2 |
| 116. | M.Sahitya | 8.2 |
| 117. | G.J.Naveen Sundar | 8.2 |
| 118. | G.Archana | 8.2 |
| 119. | K.Sai Krishna | 8.2 |
| 120. | B.Gowtham Kumar Reddy | 8.2 |
| 121. | V.Vamsikrishna Reddy | 8.2 |
| 122. | A.Rishitha | 8.2 |
| 123. | P.Kotisai | 8.2 |
| 124. | M.V.S.Jaya Harshini | 8.2 |
| 125. | C.V.Sumanth Kalyan | 8.0 |
| 126. | B.S.V.S.Akhil Kumar | 8.0 |
| 127. | K.Yamini Yadav | 8.0 |
| 128. | Sd. Azharuddeen | 8.0 |

**School Reopening on**
**09.06.2014**

**100% Results**

**ప్రతి విద్యార్థి ప్రగతే మా లక్ష్యం.**

**Smt. M.BEULAHGRACE, B.Sc.,B.Ed.,**
Head Mistress

**Sri P. KRISHNA MURTHY, M.Com.,**
Correspondent

# కోటి ఆశలతో కొత్త శకం

(మొదటిపేజీ తరువాయి)

దారిద్ర్యపు పెనుబెబ్బులి కోరల నుంచి దేశం బయటపడి, తిరిగి ప్రగతి రహదారుల్లో పయనించాలనీ, ప్రపంచ దేశాల్లో భారతదేశపు కీర్తి రెపరెపలాడాలనీ కోరుకుంటూ.. అశేష భారత ప్రజానీకం ఆకాంక్షలకు అనుగుణంగా... భారతదేశ 15వ ప్రధానిగా ప్రజాహృదయ నేత.. భారత దేశ ప్రగతి ప్రదాత... నరేంద్ర దామోదర్‌దాస్ మోది మే నెల 26వ తేదిన ధీరగంభీరంగా ప్రధాని పదవినధి ష్ఠించిన మహత్తర దృశ్యమది. ఒక సామా న్యుడు అసామాన్యమైన పీఠాన్ని అధిష్టించిన అద్భుతమైన..అపూర్వమైన దృశ్యమది. ఆ సందర్భంలో దేశవ్యాప్తంగా 'భారత్‌మాతాకీ జై'..అంటూ నినాదాలు మిన్నంటాయి. ఎల్లెడలా జాతీయభావం ఉప్పొంగింది. నరేంద్రమోడీపై ప్రజాభిమానం మరోసారి వెల్లువెత్తింది. భారతమాత పులకించింది. నరేంద్రుడు ఠీవిగా ఢిల్లీ పీఠంపై అధిష్టించడం చూసి ప్రజలు పరవశించిపోయారు. అందుకు తగ్గట్టుగానే ఆయన కరతాళ ధ్వనుల మధ్య వినమ్రంగా అందరికీ అభివాదం చేశారు. ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత, ప్రజలకు ఇచ్చిన మాటలను చేతలుగా మార్చాలనే దృఢ సంకల్పంతో, కొత్తకొలువులో దీటైనవారినే ఎంపిక చేసుకున్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించేవారిని, ఎంతటి పనినైనా విడుపు లేకుండా పట్టుదలతో చేసేవారిని.. ఉద్దండులైన వారిని మంత్రివర్గంలో చేర్చుకున్నారు. ఎన్నో ఏళ్ల నాటి కల.. గంగా మాతను పరిశుభ్రం చేయాలని, పరిశుభ్ర భారత్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్న మాటలను ఆచరణలోకి తెస్తూ, తనదైన శైలిలో గట్టి నిర్ణయాలు తీసుకుంటూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. తొలి రోజునే కేంద్రమంత్రి వర్గంలో ప్రత్యేకించి గంగానది శుద్ధికి ప్రత్యేక శాఖను కేటాయించి తన చిత్త శుద్ధిని నిరూపించుకున్నారు. అంతేకాదు, నూతన ప్రధానిగా పదవీ ప్రమాణం చేసిన క్షణం నుంచే క్షణం కూడా తీరిక లేకుండా పనిచేయడం ప్రారంభించారు. భారత దేశ గౌరవాన్ని, ప్రతిష్టను ఇనుమడింపజేస్తూ, గతంలో ఎన్నడూ లేనంతగా సార్క్ దేశాధినేతలతో పాటు, దేశంలోని అనేకమంది ప్రముఖులను, విశిష్టమైన వ్యక్తులను తన ప్రమాణ స్వీకారం రోజున సాదరంగా ఆహ్వానించారు. పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని సుశీల్ కొయిరాలా, ఆఫ్ఘాన్ అధ్యక్షుడు హమీద్ కార్జయ్, శ్రీలంక అధ్యక్షుడు రాజపక్సె, భూటాన్ రాజు వాంగ్చుక్, మారిషస్ అధ్యక్షుడు నవీన్‌చంద్ర రాంగులాటి తదితర ప్రముఖనేతలను హృదయపూర్వకంగా స్వాగతించారు. ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేస్తున్న శుభవేళ అమెరికా అధ్యక్షుడు ఒబామా, చైనా ప్రధాని లీ చెంగ్ తదితరులు మోదీకి తమ శుభాకాంక్షల సందేశాలు పంపారు. దేశ ప్రధానిగా తాను ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు ఇరుగుపొరుగు దేశాధినేతలను ఆహ్వానించే ఒక మంచి సంప్రదాయానికి ఆయన శ్రీకారం చుట్టడం ప్రజల్లో మరింత ఆనందం కలుగజేసింది. అంతేకాదు, ఆయా దేశాధినేతలతో భారత దేశ భవిష్యత్తుకు, ప్రగతికి అవసరమైన అంశాలను సామరస్యంగా చర్చించి భారత దేశపు సహృదయాన్ని.. సత్సంప్రదాయాలను మోడీ తొలిరోజే ప్రపంచానికి చాటి చెప్పారు. అంతేకాదు, తాను ప్రజల మనిషినని మరోసారి చాటుకుంటూ, సామాన్య ప్రజలకు సైతం ప్రధాని అందుబాటులో వుంటారంటూ, తొలి రోజునే 'పిఎంఓ వెబ్‌సైట్'ను మరింత అందుబాటులోకి తేవడం మరొక సంచలనం. తొలుత, ప్రమాణ స్వీకారానికి వచ్చే ముందుగా, రాజ్‌ఘాట్‌కు చేరుకుని మహాత్మాగాంధీ సమాధి వద్ద నిల్చుని, జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించారు. అనంతరం, మాజీ ప్రధాని వాజ్‌పేయి నివాసానికి వెళ్ళి, ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి భవన్ ప్రాంగణం వద్ద న భూతో న భవిష్యతి అనే రీతిలో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో భగవంతుని సాక్షిగా ప్రమాణం చేస్తూ భారతదేశ ప్రధానిగా నరేంద్రమోదీ పదవిని అధిష్టించారు... ప్రజలంతా హర్షాతిరేకాలతో ఆయనకు జేజేలు పలికారు.

ప్రధాని అయిన క్షణం నుంచీ ఇక ఆయనకు క్షణం కూడా విశ్రాంతి లేదు. చెప్పే మాటలకూ.. చేసే పనులకూ పొంతన లేక.. అస్తవ్యస్తమైన విధానాలతో దేశ ఆర్థిక పరిస్థితి సంక్లిష్ట దశకు చేరుకున్న నేపథ్యంలో...ఇప్పుడు మోదీ నేరుగా తాను చెప్పిన మాటలకు చేతలు నేర్పుతున్నారు. ప్రజలకు చెప్పిన మాటలను ఆచరణలోకి తెచ్చేందుకు, వారికి ఇచ్చిన బాసలను నెరవేర్చేందుకు సర్వ విధాలా సన్నద్ధమవుతున్నారు. దేశంలో అలముకున్న అపసవ్యాలను, అస్తవ్యస్త పరిస్థితులనూ సంయమనంతో సరిదిద్ది, దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు సకల చర్యలూ తీసుకుంటున్నారు. తొలిసారిగా, ఎవరూ ఊహించని రీతిలో నల్లధనంపై సమరభేరీ మ్రోగించడం మోదీ పనితీరుకు, ఆయన నిబద్ధతకు నిదర్శనం. నల్లధనాన్ని వెలికి తీసేందుకు ఇన్నాళ్లపాటు కాంగ్రెస్ మీనమేషాలు లెక్కపెడుతూ సన్నాయి నొక్కులు నొక్కుతున్న తరుణంలో, మోదీ పదవిలోకి రాగానే బ్లాక్ మనీ భరతం పట్టేందుకు ప్రత్యేక పరిశోధక బృందాన్ని(సిట్) ఏర్పాటు చేయడం పెద్ద సంచలనమే కలిగిస్తోంది. మోడీ శకం.. ఇలా నూతనోత్సాహంతో ఆరంభం కావడంతో అక్రమార్కుల గుండెలు గుభేల్ మంటున్నాయి. ఇక అవినీతి అక్రమాలకు చెల్లుచీటీ తప్పదని అందరూ భావిస్తున్నారు. ప్రజలందరి ఆశీస్సులతో.. భారతావని ఆశాకిరణంగా వున్న మోదీ ప్రధాని కావడంతో.. ఇక మనదేశ ప్రగతికి ఎలాంటి ఢోకా వుండదని, మోదీ ప్రభుత్వ పాలనలో దేశం అన్ని రంగాల్లో పురోభివృద్ధిని సాధించి తీరుతుం దని, ప్రగతి పథంలో భారతదేశ కీర్తి పతాకం తిరిగి రెపరెపలాడుతుందని ప్రజలంతా గట్టిగా విశ్వసిస్తున్నారు.

# కేంద్రమంత్రులు... శాఖలు..

| కేబినెట్ మంత్రులు | శాఖలు |
|---|---|
| 1. రాజ్‌నాథ్ సింగ్ | హోం |
| 2. సుష్మాస్వరాజ్ | విదేశీ వ్యవహారాలు (ఇండియన్ ఓవర్సీస్ అఫైర్స్) |
| 3. అరుణ్‌జైట్లీ | ఆర్థిక (కార్పొరేట్ వ్యవహారాలు), రక్షణశాఖ (అదనం) |
| 4. ఎం.వెంకయ్యనాయుడు | పట్టణాభివృద్ధి, గృహనిర్మాణం, పట్టణ పేదరిక నిర్మూలన, పార్లమెంటరీ వ్యవహారాలు. |
| 5. నితిన్‌గడ్కారీ | రోడ్డురవాణా, రహదారులు, షిప్పింగ్ |
| 6. డి.వి.సదానందగౌడ | రైల్వే |
| 7. ఉమాభారతి | జలవనరులు, నదుల అభివృద్ధి, గంగానది ప్రక్షాళన |
| 8. డాక్టర్ నజ్మాహెప్తుల్లా | మైనారిటీ వ్యవహారాలు |
| 9. గోపీనాథ్ ముండే | గ్రామీణాభివృద్ధి, తాగునీరు, పంచాయతీరాజ్, పారిశుద్ధ్యం |
| 10. రాంవిలాస్ పాశ్వాన్(ఎల్‌జేపీ) | వినియోగదారుల వ్యవహారాలు ఆహార, ప్రజాపంపిణీ |
| 11. కల్‌రాజ్ మిశ్రా | సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు |
| 12. మేనకాగాంధీ | మహిళా, శిశుఅభివృద్ధి |
| 13. అనంత్‌కుమార్ | రసాయనాలు, ఎరువులు |
| 14. రవిశంకర్ ప్రసాద్ | కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, న్యాయశాఖ |
| 15. అశోక్ గజపతిరాజు(టిడిపి) | పౌర విమాన యానం |
| 16. అనంత్ గీతె (శివసేన) | భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగసంస్థలు |
| 17. హర్‌సిమ్రత్‌కౌర్ (ఎస్‌ఏడి) | ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు |
| 18. నరేంద్రసింగ్ తోమర్ | గనులు, ఉక్కు, కార్మిక, ఉపాధి |
| 19. జుయల్ ఓరం | గిరిజన వ్యవహారాలు |
| 20. రాధామోహన్‌సింగ్ | వ్యవసాయం |
| 21. తావర్‌చంద్ గెహ్లాట్ | సామాజిక న్యాయం, సాధికారత |
| 22. స్మృతి జుబిన్ ఇరానీ | మానవ వనరుల అభివృద్ధి |
| 23. డాక్టర్ హర్షవర్ధన్ | ఆరోగ్య, కుటుంబ సంక్షేమం |

| కేంద్ర సహాయమంత్రులు (స్వతంత్ర హోదా) | శాఖలు |
|---|---|
| 1. జనరల్ వి.కె.సింగ్ | ఈశాన్య ప్రాంత అభివృద్ధి (స్వతంత్ర), విదేశీ వ్యవహారాలు |
| 2. ఇందర్‌జిత్‌సింగ్‌రావు | ప్రణాళిక, గణాంక, పథకాల అమలు (స్వతంత్ర), రక్షణ |
| 3. సంతోష్‌కుమార్‌గంగావర్ | జౌళి (స్వతంత్ర), పార్లమెంటరీ వ్యవహారాలు, జల వనరులు, గంగానది పునరుద్ధరణ |
| 4. శ్రీపాద్ యశోనాయక్ | సాంస్కృతిక, పర్యాటకం |
| 5. ధర్మేంద్ర ప్రధాన్ | పెట్రోలియం, సహజవాయువు |
| 6. శర్బానంద సోనోవాల్ | స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, యువజన వ్యవహారాలు, క్రీడలు |
| 7. ప్రకాశ్ జవదేకర్ | సమాచార, ప్రసార, అటవీ, పర్యావరణ (స్వతంత్ర), పార్లమెంటరీ వ్యవహారాలు |
| 8. పియుష్‌గోయల్ | విద్యుత్తు, బొగ్గు, నూతన, పునరుత్పాదక ఇంధనం |
| 9. జితేందర్‌సింగ్ | సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎర్త్‌సైన్సెస్ (స్వతంత్ర), ప్రధాని కార్యాలయం, పర్సనల్, ప్రజావినతులు, పింఛన్లు, అణుశక్తి, అంతరిక్షం. |
| 10. నిర్మలా సీతారామన్ | వాణిజ్యం, పరిశ్రమలు (స్వతంత్ర), ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలు |

| సహాయ మంత్రులు | శాఖలు |
|---|---|
| 1. జి.ఎం.సిద్ధేశ్వర | పౌరవిమానయానం |
| 2. మనోజ్‌సిన్హా | రైల్వేలు |
| 3. నిహాల్‌చంద్ | రసాయనాలు, ఎరువులు |
| 4. ఉపేంద్ర కుష్వాహా | గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, తాగునీరు, పారిశుద్ధ్యం |
| 5. పి.రాధాకృష్ణన్ | భారీ పరిశ్రమలు, ప్రభుత్వ రంగ సంస్థలు |
| 6. కిరెన్ రిజిజు | హోం |
| 7. క్రిషన్ పాల్ | రోడ్డురవాణా, రహదారులు, షిప్పింగ్ |
| 8. డాక్టర్ సంజీవ్ బలియన్ | వ్యవసాయం, ఫుడ్‌ప్రాసెసింగ్ |
| 9. మన్‌సుఖ్‌భాయి | గిరిజన వ్యవహారాలు |
| 10. రావుసాహెబ్ దాదారావు దాన్వే | వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజాపంపిణీ |
| 11. విష్ణుదేవ్‌సాయి | గనులు, ఉక్కు, కార్మిక, ఉపాధి |
| 12. సుదర్శన్ భగత్ | సామాజికన్యాయం, సాధికారత |

# బాబుకు చుక్కెదురు

(మొదటిపేజీ తరువాయి)

సీమాంధ్రలో ఆ విధంగానైనా కొన్ని అభివృద్ధి పనులు చేసుకోవచ్చనుకున్నారు. తీరా చూస్తే ఆయన తలచింది ఒకటైతే జరిగింది ఇంకొకటి. మిత్రపక్షాలతో కూడా పని లేకుండా బీజేపీకి పూర్తి మెజార్టీ రావడంతో ఎవరికీ చక్రం తిప్పే అవకాశం లేకుండా పోయింది.

చంద్రబాబు అయితే నరేంద్ర మోడీ కేబినెట్‌లో 8మంత్రి పదవులను అడిగారు. మోడీ ఒకటే ఇస్తానన్నారు. అది కూడా మంత్రి పదవి ఇచ్చే ఎంపీ ట్రాక్‌రికార్డు బాగుంటేనే ఇస్తానన్నారు. చంద్రబాబు అశోక్ గజపతిరాజు పేరు సూచించడంతో మోడీ ఆయనకు సమ్మతించారు. 8పదవులు ఆశించిన చంద్రబాబు చివరకు నాలుగన్నా ఇవ్వమని కోరారు. అయితే మోడీ మహాకష్టంగా ఇంకొకటి ఇవ్వడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ రెండో పదవిని సుజనా చౌదరికి ఇవ్వాలని చంద్రబాబు ప్రతిపాదిస్తే, అతని ట్రాక్ రికార్డును పరిశీలించిన మోడీ ఇంకో పేరును సూచించమని చెప్పారని తెలిసింది. మొత్తానికి కేంద్రంలో చక్రం తిప్పాలని చంద్రబాబు అనుకుంటే చివరకు మోడీ వద్ద ఆయన పప్పులుడికే పరిస్థితి లేకుండా పోయింది.

# కోర్టుభవనంలో ప్రజావిజ్ఞప్తుల దినం



కోర్టు భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావిజ్ఞప్తుల దినం వల్ల రద్దీ ఎక్కువ కావడంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఖాళీగా వున్న కోర్టు భవనంలో ప్రజావిజ్ఞప్తుల దినంను నిర్వహించడానికి నిర్ణయించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ రేఖారాణి కోర్టు భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావిజ్ఞప్తుల దినం సందర్భంగా పెద్దఎత్తున ప్రజలు రావడంతో కొంతమేర ఇబ్బంది ఏర్పడుతుందని, అసౌకర్యాన్ని తొలగించడం కోసం కోర్టు భవనం ఉపయోగించుకోదలచి, ఆ భవనం యొక్క స్థితిగతులను పరిశీలించవలసిందిగా రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ జాయింట్‌కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు షాక్...

(మొదటిపేజీ తరువాయి)

వీధులకెక్కి బంద్‌లకు పిలుపునిచ్చాడు. పోలవరం ముంపు మండలాలను సీమాంధ్రలో కలుపుతూ మార్చిన గత యూపిఏ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చింది. అయితే ఆ బిల్లుపై రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ సంతకం చేయలేదు. విభజన బిల్లు ఆమోదం పొందకముందే సవరణబిల్లుపై సంతకం చేయడం సమంజసం కాదని ఆయన సంతకం చేయలేదు. కాని ఇప్పుడు మోడీ కేబినెట్ తొలి భేటీలోనే గత మంత్రి మండలి రూపొందించిన ఆర్డినెన్స్‌ను ఆమోదించింది. పోలవరం ముంపు మండలాలను సీమాంధ్రలో కలపడంతో కేసీఆర్‌కు ఆరంభంలోనే అగచాట్లు ఆరంభమయ్యాయి.

# మృగాళ్ల కిరాతకం

మంగళవారం రాత్రి నెల్లూరులో రాధా థియేటర్ సందులో జాకీర్‌హుస్సేన్‌నగర్‌కు చెందిన సి.హెచ్.లక్ష్మి అనే మహిళపై యాసిడ్ దాడి జరిగింది. ట్రంకురోడ్డులోని ఖాదీభండార్ వస్త్ర దుకాణంలో పనిచేసే లక్ష్మి రాత్రి 9గంటలకు పని ముగించుకుని ఇంటికి బయల్దేరింది. అంతలో గుర్తు తెలియని వ్యక్తులు బైక్ మీద వచ్చి ఆమెపై యాసిడ్ చల్లారు. ఆమె వెంటనే ముఖాన్ని పక్కకు తిప్పడంతో పెద్ద ప్రమాదాన్ని తప్పించుకుంది. అయితే ముఖానికి ఎడమవైపున, శరీరం మీద యాసిడ్ పడడంతో గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో ఆమెను పెద్దాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మిని జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్, జాయింట్ కలెక్టర్ రేఖారాణి, ఏఎస్పీ రెడ్డి గంగాధర్, డిఎస్పీ వెంకటనాథ్‌రెడ్డి పరామర్శించారు. మూడోనగర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రభుత్వాలకీ ప్రజలకీ మధ్య వారధిగా.. ప్రగతి మార్గాలను సూచించే సారధిగా
నెల్లూరీయుల మనసులు దోచుకున్న ప్రియపుత్రిక
లాయర్ వారపత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.
కావేరి గ్రీన్‌పార్క్
కావేరి అవెన్యూ
కె.బి.ఆర్.కన్‌స్ట్రక్షన్స్ వారి
కావేరి గ్రీన్‌పార్క్ - కావేరి అవెన్యూ
గొలగమూడిరోడ్డు, నెల్లూరు నందు
సొంత ఇంటిని పొందండి, సంతోషంగా ఉండండి!
మీ సొంత ఇంటి కలకి సాకారం... కెబిఆర్‌లో పెట్టుబడితో శ్రీకారం..!
నిజానికి నిలువెత్తు సాక్ష్యం... నమ్మకమైన నిర్మాణమే లక్ష్యం
KBR CONSTRUCTIONS
KAVERI ESTATES, Ground Floor, Near Bezawada Gopala Reddy Statue,
Opp. Magunta Layout Main Road, Mini By-Pass Road, NELLORE-3.
98496 57995
కావేరి బాలచంద్రారెడ్డి



మే 26వ తేదీ ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి, పార్లమెంటరీ వ్యవహారాలు, పట్టణ పేదరిక నిర్మూలన మరియు గృహనిర్మాణశాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన యం.వెంకయ్యనాయుడుని ఢిల్లీలో సత్కరిస్తున్న నెల్లూరుజిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు పి.సురేంద్రరెడ్డి, కోమలా విలాస్ అధినేత ప్రసాద్ తదితరులు

# వెంకయ్యకి వెల్లువెత్తిన అభినందనలు

కేంద్ర కేబినెట్‌లో స్థానం సంపాదించుకొన్న నెల్లూరీయులు, బిజెపి జాతీయనాయకులు ముప్పవరపు వెంకయ్యనాయుడుకు పలువురు జిల్లా నాయకులు అభినందనలు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, టీడీపీ నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ సమన్వయకర్త కిలారి వెంకటస్వామినాయుడు, మామిళ్ళపల్లి శ్రీనివాసులునాయుడు, విఎస్‌యూ పరిధిలోని ఫిజికల్ డైరెక్టర్ల సంఘం అధ్యక్షుడు రవీంద్రబాబులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**కోటంరెడ్డి ఆనందం:**

కేంద్ర పట్టణాభివృద్ధి, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి పదవిని బిజెపి జాతీయనేత వెంకయ్యనాయుడు పొందడంపట్ల నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆనందాన్ని ప్రకటించారు. వెంకయ్యనాయుడు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కావడం వల్ల నెల్లూరు నగరం అభివృద్ధికి మార్గం ఏర్పడినట్లేనని వ్యాఖ్యానించారు. త్వరలో వెంకయ్యనాయుడిని కలిసి నెల్లూరు గ్రామీణనియోజకవర్గ పరిధిలో కూడా సంపూర్ణ అభివృద్ధిని సాధించేందుకు తగు ప్రణాళికను అందిస్తానని తెలిపారు. నెల్లూరు నగరంలో ముఖ్యంగా ఎప్పటి నుంచో అంతుబట్టని సమస్యగా వున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వెంకయ్యనాయుడు కేంద్ర మంత్రి కావడం వల్ల పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాబును కలిసిన ఎక్సైజ్ సిబ్బంది

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ల సంఘం జిల్లా సభ్యులు ఇటీవల హైదరాబాద్‌లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న చంద్రబాబు నాయుడిని కలుసుకున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సంఘంలో సభ్యులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయనకు వినతిపత్రం సమర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ రావు, ఉపాధ్యక్షుడు కెసిఆర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎం.కిరణ్‌సింగ్‌లు చంద్రబాబును కలిసిన వారిలో వున్నారు.

# రాత్రి రైళ్లకు ప్రత్యేక భద్రత

రాత్రివేళల్లో నడిచే రైళ్లలో ప్రయాణీకుల భద్రతకు ప్రత్యేకచర్యలు తీసుకుంటామని నెల్లూరు రైల్వే డిఎస్పీ పి.ఆర్.రాజేంద్రకుమార్ చెప్పారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తలమంచి వద్ద గౌహతి ఎక్స్‌ప్రెస్‌లో దోపిడీకి ప్రయత్నించిన దుండగులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. వేసవికాలంలో దొంగల సంచారం ఎక్కువగా ఉంటుందని భావించి అన్ని రైళ్లలో కూడా బందోబస్తును పెంచడం జరిగిందన్నారు. గౌహతి ఎక్స్‌ప్రెస్ నిందితులు ఎక్కడివారనే విషయం ఆరా తీస్తున్నామని, వారి ఫోటోలు నెల్లూరు రైల్వేస్టేషన్‌లోని సిసి కెమెరా ఫుటేజీల్లో లభించాయని, వాటి ఆధారంగా నిందితులను పట్టుకుంటామన్నారు. ప్రయాణీకులు కూడా విలువైన వస్తువులతో ప్రయాణాలు చేయొద్దని కోరారు. రైళ్లలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే 9701373737, 9701373722, 100కు సమాచారమందించాలని ఆయన కోరారు.

# ప్రైవేట్ కంపెనీకి కలుషిత రక్తం

రక్తదాన శిబిరాలలో సేకరించిన రక్తాన్ని శుద్ధిచేసే క్రమంలో హెచ్ఐవి, మలేరియా, సుఖవ్యాధులున్న 60యూనిట్ల కలుషిత రక్తాన్ని ప్రైవేట్ కంపెనీకి అప్పగించామని రెడ్‌క్రాస్ రక్తనిధి కన్వీనర్ డాక్టర్ ఈదూరు సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి శనివారం డిస్‌కార్డ్ కమిటీ పర్యవేక్షణలో కలుషిత రక్తాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.

## నెల్లూరు కబుర్లు

# టోపీ పెట్టాడు

నెల్లూరు నిప్పో సెంటర్‌లోని 'గ్లోబల్ కార్ కన్సల్టెన్సీ' యజమాని మాదాల పూర్ణానందం ఐ.పి పెట్టాడు. బాకీదారులకు దాదాపు రెండున్నర కోట్ల రూపాయలు ఎగ్గొట్టాడు. పూర్ణానందం పాత కార్ల వ్యాపారం చేసేవాడు. నగరంలో తెలిసిన వాళ్లందరి దగ్గర బాగా అప్పులుచేసాడు. వడ్డీలతో కలిపి అవి రెండున్నర కోట్లు దాటాయి. ఇటీవల పూర్ణానందం సరిగా దుకాణం తెరవక పోతుండడంతో అనుమానం వచ్చిన బాకీదారులంతా సమావేశమై ఐదోనగర పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టారు. పోలీసులు పూర్ణానందంను స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. వ్యాపారంలో నష్టపోయానని, తన వద్ద డబ్బులు లేవని, త్వరలోనే అందరి బాకీలు తీర్చేస్తానని చెప్పాడు. పోలీసులు మాత్రం ఇది సివిల్ కేసని, కోర్టులో తేల్చుకోమని తేల్చి చెప్పారు. దీంతో బాధితులు లబోదిబో మంటూ వెనుదిరిగారు.

# మహానాడుకు నెల్లూరు నేతలు

మే 27, 28తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడుకు నెల్లూరుజిల్లా నుండి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో వెళ్లిరావడం జరిగింది. గత ఏడాది వరకు తెలుగుదేశం మహానాడుకు పోవడానికి నాయకులు, కార్యకర్తలు పెద్దగా ఆసక్తి చూపలేదు. పార్టీ మీద అభిమానంతో ఒకరిద్దరు నాయకులు వ్యాన్‌లు, బస్సులు ఏర్పాటు చేస్తే కొంతమంది మొక్కుబడిగా వెళ్లే వాళ్లు. కాని ఈసారి పార్టీ అధికారంలోకి వచ్చిందిగా... ఎవరూ పిలవకుండానే, ఎవరూ వాహనాలు పెట్టకుండానే తమపాటికి తామే ఏర్పాట్లు చేసుకుని చాలామంది మహానాడుకు వెళ్లొచ్చారు.






కార్పొరేట్ కళాశాలల్లో

# అడ్మిషన్లకు ధరఖాస్తు

2013–14 విద్యాసంవత్సరం పదవ తరగతి ఫలితాలలో జి.పి.ఏ పాయింట్స్‌తో 400మార్కులకు పైన సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వికలాంగ విద్యార్థినీ విద్యార్థులు జిల్లాలో గుర్తింపు పొందిన కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్‌లో చేరుటకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవలసినదిగా జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు కోరుతున్నారు. అర్హత కలిగిన ఆసక్తిగల కార్పొరేట్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఈనెల 26 నుండి జూన్ 2లోపు "ఇ–పాస్ వెబ్‌సైట్"లో కళాశాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు.

జూన్ 5 నుండి 14వ తేదీలోపు విద్యార్థులు కార్పొరేట్ కళాశాలల్లో అడ్మిషన్ కొరకు ఆ వెబ్‌సైట్ లోనే దరఖాస్తు చేసుకోమని తెలిపారు.

# ఇక ఏపి08 సీరియల్




నెల్లూరు జిల్లాలో ఇప్పటి వరకు వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఏపి 26 సీరియల్‌ను అక్షరక్రమంలో కేటాయించారు. ఈ సీరియల్‌లోనే కొన్ని లక్షల వాహనాల రిజిస్ట్రేషన్లు జరిగివున్నాయి. అయితే రాష్ట్ర విభజన నేపథ్యంలో జిల్లాకు సంబంధించి వాహనాల రిజిస్ట్రేషన్ సీరియల్ మారనుంది. నెల్లూరుజిల్లాకు ఇప్పటివరకు వున్న ఏపి 26కి బదులుగా ఏపి 08ను సీరియల్‌గా కేటాయించారు.

జూన్ 2వ తేదీన అపాయింటెడ్‌డే కావడంతో ఆరోజు నుండి ఈ సీరియల్ అమలులోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మే 29, 30తేదీలలో రవాణాశాఖ కార్యాలయాలలో అన్ని కార్యకలాపాలను నిలిపేసారు.



జువైనల్ జస్టిస్ బోర్డు

# సభ్యురాలిగా వసంతలక్ష్మి

నెల్లూరులోని వసంత లక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శ్రీమతి టి.వసంత లక్ష్మిని జువైనల్ జస్టిస్ బోర్డు పరిశీలిన కమిటీ సభ్యురాలిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మంగళవారం పొగతోటలోని ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వసంత లక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో బాలలహక్కుల పరిరక్షణకు ప్రభుత్వం తనను నియమించిందని చెప్పారు. ఈ కమిటీలో ఐసిడిఎస్ పిడి, ఏడిఎంహెచ్ఓ, డిపిఓ, ఇద్దరు సోషల్ వర్కర్లుంటారన్నారు. దశాబ్ద కాలంగా జిల్లాలో అనాథలకు, అభాగ్యులకు తాము అందించిన సేవలను గుర్తించే ప్రభుత్వం ఈ కమిటీలో తనను సభ్యురాలిగా నియమించిందన్నారు.

జర్నలిస్టు సొసైటీ సభ్యత్వ

# రెన్యువల్స్ గడువు పెంపు

ది నెల్లూరు జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీలో సభ్యులుగా ఉన్న జర్నలిస్టులు తమ సభ్యత్వం రెన్యువల్స్ చేసుకొనుటకు జూన్ 5వతేదీ 2014 వరకు గడువు పెంచడమైనదని ఈనెల 23న సొసైటీ కార్యదర్శి దూడల విజయకుమార్ తెలిపారు. 2008లో సభ్యులుగా చేరిన వారు 300/–లు మరియు అవసరమైన ధృవీకరణ పత్రాలు చెల్లించాలని తెలిపారు. 2011లో సభ్యులుగా చేరిన వారు మూడు సంవత్సరాలకుగాను 150/–లు రెన్యువల్ ఫీజు కింద చెల్లించాలని, ప్లాటు పొందిన వారు ప్లాటు రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు కాపీలు అందజేయమని, ప్లాటు తీసుకోని వారు ప్రస్తుతం పనిచేస్తున్న సంస్థ అక్రిడిటేషన్ కార్డు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పత్రిక లేదా న్యూస్ ఛానల్ గుర్తింపు కార్డు, గుర్తింపు పత్రాలలో ఒక కాపీని అందజేయాలని తెలిపారు. ప్రతి సభ్యుడు 2పాస్‌పోర్టు సైజు ఫోటోలతో పాటు అప్లికేషన్ ఫామ్ నింపాలని, రెన్యువల్ చేసుకొనువారు 9010234088, 7660004040 నెంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

చంద్రబాబూ...

# ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చండి చాలు!

సింహపురి సమాచారం

-వైఎస్సార్సీపీనేత భూమన కరుణాకర్‌రెడ్డి



నెల్లూరు నగర పరిధిలోని కనుపర్తి పాడులోగల విపిఆర్ కల్యాణ మండపంలో మేనెల 26న వైఎస్సార్సీపీ నాయకులు భూమన కరుణాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆచరణకు సాధ్యంకాని హామీలను ఇచ్చి, అధికారం కోసం అడ్డదారులన్నీ తొక్కిన చంద్రబాబు బలమైన ప్రతిపక్షంగా వుండబోతున్న వైఎస్సార్సీపీని బలహీనం చేయాలన్న దుష్ట ఆలోచన చేస్తున్నారన్నారు. టీడీపీకి ప్రభుత్వం ఏర్పాటుచేసే సంపూర్ణ సంఖ్యాబలమున్నా కూడా వైఎస్సార్సీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, కార్పొరేటర్లను దొంగ దారుల్లో ఆకర్షించే ప్రయత్నం చేయడం మొదలుపెట్టారన్నారు. ఇలాంటి నీతి బాహ్యమైన పనులు వదిలేసి సీమాంధ్ర అభివృద్ధి పట్ల దృష్టి సారించాలన్నారు. ఉద్యమాల ద్వారానే వైఎస్సార్సీపీ రూపొందిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చమని తమ పార్టీ కోరుతోందని, అలా కాకుండా తమను బలహీనపరచాలని ఎత్తుగడలు వేయొద్దని హెచ్చరించారు. రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు రూ॥2వేల భృతి, ఇంటికో ఉద్యోగం, డ్వాక్రా రుణాల మాఫీ లాంటి హామీలని ఆచరణలో పెడితే అభినందిస్తామని లేకుంటే ప్రజల తరపున పోరాడుతామని పేర్కొన్నారు. సమావేశంలో వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు మేరిగ మురళీధర్, నెల్లూరు గ్రామీణ, నగరశాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధరరెడ్డి, డాక్టర్ అనిల్‌కుమార్ యాదవ్, వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, మేయర్ అభ్యర్థి అబ్దుల్ అజీజ్, ఎల్లసిరి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీలో ఎంసిఐ బృందం



ఎంసిఐ బృందంతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్

నెల్లూరు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్యకళాశాల భవనాలను మంగళవారం జాతీయ వైద్యవిధాన మండలి (ఎంసిఐ) బృందం పరిశీలించింది. ఎంసిఐ ప్రతినిధులు ప్రొఫెసర్ జెఎన్‌సోని, ప్రొఫెసర్ రవీంద్రన్, ప్రొఫెసర్ టి.సి.సింజల్‌లు ప్రభుత్వ వైద్యకళాశాలను, పెద్దాసుపత్రిని పరిశీలించారు. పెద్దాసుపత్రి ప్రాంగణంలో వసతి గృహాలను పరిశీలించారు. అలాగే ఈ బృందం యూకోనగర్‌లోని పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని, మద్రాసుబస్టాండ్ వద్దగల జూబ్లీ ఆసుపత్రిని కూడా సందర్శించింది. అక్కడ రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. పెద్దాసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, వైద్యసిబ్బంది వివరాలను సేకరించారు. పెద్దాసుపత్రిలో వైద్యవిధాన పరిషత్ విభాగంలో పనిచేస్తున్న వైద్యులు తమను వైద్యకళాశాలలోకి తీసుకోవాలని కోరుతూ ఎంసిఐ బృందానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆ బృందం జిల్లా కలెక్టర్ ఎన్.శ్రీకాంత్‌తో సమావేశమైంది. వైద్యకళాశాల భవన నిర్మాణం పూర్తి కావస్తున్నందున ఈ ఏడాది ప్రారంభించేందుకు అనుమతి వచ్చేలా చూడాలని కలెక్టర్ ఎంసిఐ బృందాన్ని కోరారు. ఎంసిఐ నిబంధనల మేరకు అవసరమైన పనులన్నింటిని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

# విద్యుత్ కోతల వేళలు మార్చండి

**--- తెదేపా నగర అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ---**

తెలుగుదేశం పార్టీ నెల్లూరు నగర అధ్యక్షుడు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఈనెల 26న కార్యకర్తలతో కలిసి జిల్లా కలెక్టరేట్‌లో జేసీ రేఖారాణిని కలిసి విద్యుత్ కోతల వేళలను మార్చమని విజ్ఞప్తి చేసారు. విపరీతమైన ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపోతుంటే మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు విద్యుత్ కోత విధించడమేమిటని ఆయన ప్రశ్నించారు. అదీగాక మిగిలిన వేళలు కూడా నిర్దిష్టంగా లేకుండా ఎప్పుడంటే అప్పుడు కరెంటు తీసేస్తున్నారని మండిపడ్డారు. ముసలీముతక, పిల్లలు, రోగులు దీంతో నానా యాతన పడుతూ విలవిలలాడుతున్నారని పేర్కొన్నారు. బిటెక్ విద్యార్థులైతే ఉక్కపోతతో అసహనానికి గురవుతూ పరీక్షలకు సంసిద్ధులవడంలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నేతలు ఉచ్చి భువనేశ్వరప్రసాద్, ధర్మవరం సుబ్బారావు, సుధీర్, రామచంద్రారెడ్డి, పడవల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవతో ఋణం తీర్చుకుంటా



చిన్నారులకు గుడ్లు పంపిణీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

వై.యస్.ఆర్.కాంగ్రెస్‌పార్టీ తరపున తనను నెల్లూరు రూరల్ ఎం.ఎల్.ఏగా గెలిపించినందుకు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రూరల్ నియోజకవర్గంలో సాగిస్తున్న కృతజ్ఞత యాత్రలో అన్నీ ప్రాంతాలు తిరుగుతూ ఈనెల 25న సుబ్బారెడ్డి స్టేడియంలోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, వాకర్స్ అందరిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఇంటి బిడ్డలా ఆదరించి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈరోజు ఏ.సి.సుబ్బారెడ్డి స్టేడియంలోని వాకర్స్ అసోసియేషన్ సభ్యులనందరిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశానని, మీరందరూ నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుకుంటానని ఒక ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానని అన్నారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాటి వెంకటేశ్వరరావు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నగరానికి విద్యుత్ కోత వద్దు

నెల్లూరు నగరంలో ఇష్టానుసారం విద్యుత్‌కోత విధిస్తుండడం పట్ల నగర శాసనసభ్యులు డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ ఈనెల 26న దర్గామిట్టలోని విద్యుత్ భవన్‌లో ఎస్ఈ నాగశయనరావును కలిసి అసహనం వ్యక్తంచేస్తూ విద్యుత్ కోత నుంచి నగరాన్ని మినహాయించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. విద్యుత్‌కోత వల్ల ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, పరిశ్రమలకు విధిస్తున్న విద్యుత్ కోతను పూర్తిగా నివారించాలని కోరారు.

అధునాతన గృహోపకరణాలకు చిరునామా
అమ్మ ఫర్నిచర్ మాల్
మినీబైపాస్‌రోడ్, నెల్లూరు.
Latest & New Models
ప్రతి కొనుగోలు పై డిస్కౌంట్ కలదు

# వియస్‌యు పీజీ సెట్ ఫలితాలు



ఫలితాలు విడుదల చేస్తున్న ఆచార్య రాజారామిరెడ్డి

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పీజీ సెట్ 2014 ప్రవేశ పరీక్ష ఫలితాలను మే 24న విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాజా రామిరెడ్డి విడుదల చేసారు. విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయం పరిధిలో 19పీజీ కోర్సులున్నప్పటికి 10కోర్సులకు తక్కువగా దరఖాస్తులు రావడంతో వాటికి ప్రవేశ పరీక్షలు నిర్వహించలేదన్నారు. పరీక్ష నిర్వహించని విభాగంలో విద్యార్థులు నేరుగా ప్రవేశం పొందవచ్చునన్నారు. 9 విభాగాల కోర్సులకు 2280 మంది పరీక్ష వ్రాయగా 2251మంది అర్హత సాధించారని చెప్పారు. ఇందులో 1337మంది బాలికలు, 914మంది బాలురు ఉత్తీర్ణులయ్యారన్నారు. గతేడాది లాగే ఈ ఏడాది కూడా అమ్మాయిలే ఎక్కువశాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. కెమిస్ట్రీలో నెల్లూరుకు చెందిన షేక్ ఆర్షియా సుల్తానా, కామర్స్‌లో కావలికి చెందిన బి.చరణ్‌తేజ్, కంప్యూటర్ సైన్స్‌లో నెల్లూరుకు చెందిన కె.సూర్యశ్వేత, ఎడ్యుకేషన్‌లో నెల్లూరుకు చెందిన ఎం.సతీష్‌బాబు, ఆంగ్లంలో బిట్రగుంటకు చెందిన షేక్ మొబీనా బేగం, గణితంలో నాయుడుపేటకు చెందిన అనిల్‌సాయి, ఫిజిక్స్‌లో పొదలకూరుకు చెందిన ఆర్.అపర్ణ, స్టాటిస్టిక్స్‌లో సంగంకు చెందిన బి.భవాని, తెలుగులో సంగంకు చెందిన బి.హరికృష్ణ ప్రథమ ర్యాంకులు సాధించారని చెప్పారు. పీజీ సెట్ ఫలితాలలో అర్హత సాధించిన అభ్యర్థులకు జూన్ 16న కౌన్సిలింగ్ నిర్వహిస్తామని, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో రావాలని ఆయన కోరారు.



తొలి తెలుగు కార్టూనిస్ట్ తలిసెట్టి రామారావు పుట్టినరోజుని "కార్టూనిస్టుల దినోత్సవం" పేరిట హాస్యానందం, సమైఖ్య భారతి, ఆంధ్రప్రదేశ్ క్రోక్విల్ వారు సంయుక్తంగా ఇటీవల నిర్వహించిన కార్టూన్ల పోటీలో ప్రథమ బహుమతి అందుకుంటున్న నెల్లూరు కార్టూనిస్ట్ రామ్‌శేషు. చిత్రంలో ప్రముఖ సినీనటులు తనికెళ్ళభరణి, కె.వి.రమణాచారి, శంఖు తదితరులు.

అంతర్జాతీయంగా నెల్లూరీయుల ముంగిళ్ళలో మెరుస్తూ...
ప్రపంచ వ్యాప్తంగా వున్న నెల్లూరువాసులకు ఎప్పటికప్పుడు
నెల్లూరు విశేషాలను అందిస్తూ.. విజయపథంలో పయనిస్తున్న...
లాయర్
తెలుగు వారపత్రికకు
33వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మీ ఆదరాభిమానాలు పొందుతున్న మా గ్రూప్
★ మురళీకృష్ణ 70 వెజ్ & నాన్‌వెజ్
Multicuisine A.C.Restaurant
★ మురళీకృష్ణ శాకాహారభోజనము
కాఫీ, టిఫిన్ & ఐస్‌క్రీమ్స్
★ మురళీకృష్ణ నేతి మిఠాయిలు
★ మురళీకృష్ణ పిక్‌నిక్ ఐస్‌క్రీమ్స్
మద్రాసు బస్టాండు దగ్గర, నెల్లూరు.

నిర్వాణ
మాగుంట లే అవుట్, నెల్లూరు



గ్రోసు గోపాలయ్య

మురళీకృష్ణ 70
గ్రూప్ ఆఫ్ హోటల్స్
నెల్లూరు.



వీరిసెట్టి హజరత్‌బాబు

# విద్యుత్ కోతపై కోటంరెడ్డి ధ్వజం

నెల్లూరు దర్గామిట్టలో వున్న విద్యుత్‌భవన్‌లో ఈనెల 26న నెల్లూరు గ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎస్‌ఈ నాగశయనరావును కలిసి జిల్లాలో విద్యుత్‌కోత లేకుండా చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి 7గంటలు విద్యుత్ సరఫరా చేయాలని, కాని వాస్తవంలో 3గంటలు రైతులకు విద్యుత్ సరఫరా చేయడంలేదని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్యుత్‌కోత కాదుకదా సరఫరా ఎంత సమయం వుంటుందో ఆ సమయమన్నా తెలియజేయాలని, ఎప్పుడొస్తుందో, ఎంతసేపు ఉంటుందో కూడా తెలియక ప్రజలు నానాఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే నగరంలో మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు విద్యుత్ కోత విధించడంతో ప్రజలు ఎండకు ఉక్కపోతను భరించలేక అల్లాడిపోతున్నారని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, వ్యాధిగ్రస్థులు అవస్థ పడిపోతున్నారని, కోత వేళలను మార్చాలని కోరారు. ఎస్‌ఈ నాగశయనరావు సమాధానంగా మాట్లాడుతూ విద్యుత్ కోతలు లేకుండా చేయడం తన పరిధిలోది కాదని, మధ్యాహ్నం విద్యుత్ కోత సమయాన్ని మాత్రం 3 నుంచి 5గంటల వరకు మార్చే ప్రయత్నం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేతలు తాటి వెంకటేశ్వర్లు, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బిరుదవోలు శ్రీకాంత్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, గుండాల మధుసూదన్‌రెడ్డి, మందా పెదబాబు, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగల అరెస్ట్

నెల్లూరులోని పలు ప్రాంతాల్లో మోటార్‌సైకిళ్ళ చోరీకి పాల్పడుతున్న గుడిగుంట్ల రవీంద్ర అనే నిందితుడిని రెండవ నగర పోలీసులు సోమవారం అరెస్ట్ చేసారు. అతని నుండి రెండు లక్షల రూపాయల విలువచేసే ఐదు మోటార్‌సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. రెండోనగర పోలీసులు అతనిని విచారించగా మాగుంట లే అవుట్‌లోని కాఫీషాప్‌లో పనిచేసి ప్రస్తుతం ఖాళీగా వుంటూ అప్పులపాలయ్యాయని, ఆ అప్పులను తీర్చేందుకే బైక్ దొంగతనాలకు పాల్పడ్డానని వెల్లడించాడు. సిఐ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ సాంబశివరావు, సిబ్బంది శ్రీనివాసులు, చెంచయ్య, గంగాధర్, కృష్ణమూర్తిలు నిందితుడిని పట్టుకున్నారు.

కలెక్టర్ గారూ...

# గ్యాస్ కష్టాల నుంచి గట్టెక్కించరూ!



ఇప్పుడు ఇళ్ళల్లో వంట వండాలంటే గ్యాస్ ఒక్కటే ఇంధనంగా మారిపోయింది. ఒకప్పుడు కట్టెలు, బొగ్గులు వినియోగించేవారు. కాని ప్రస్తుతం వేగవంతమైన జీవన విధానంలో వంటపాత్రల కింద మంట రాజేయాలంటే గ్యాస్ కావలసిందే. అది పట్టణం కాదు, పల్లెకాదు ప్రతి ఒక్క ప్రాంతంలో ప్రజలు అలా అలవాటు పడిపోయారు. దానికి తగ్గట్టు గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో "దీపం" పథకం కింద పొదుపు మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి మహిళలకు వంటపని సులభతరం చేసాడు. దీంతో గ్యాస్ వినియోగం పెరిగిపోయింది. తరువాత కాలంలో వినియోగానికి అవసరమైన సరఫరా తగ్గిపోవడంతో గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. దానికి తగ్గట్టు ఇళ్ళల్లో వినియోగించే గ్యాస్ సబ్సిడీతో కూడుకొని వుండడంతో వ్యాపార అవసరాలకు కూడా దొంగదారుల్లో వాటినే వినియోగిస్తుండడంతో డిమాండ్ పెరిగిపోయింది. తీరా ఇప్పుడు ఇళ్ళకు గ్యాస్ సరఫరా పరిస్థితి అధ్వానంగా మారిపోయింది. 5రోజులు, 10రోజులు కాదు గ్యాస్ బుక్ చేసిన తరువాత 20రోజులకు కూడా కొన్ని గ్యాస్ ఏజెన్సీలు ఇళ్ళకు సరఫరా చేయడం లేదు. కొన్ని గ్యాస్ ఏజెన్సీలయితే జవాబుదారీతనం లేకుండా నిర్లక్ష్యధోరణిని ప్రదర్శిస్తున్నాయి. అదేమయ్యా అంటే స్టాకు రాలేదన్న సమాధానం అక్కడి సిబ్బంది నుండి వినియోగదారుడికి వినిపిస్తుంది. ఎప్పుడు వస్తుంది అంటే, ఏమో చెప్పలేం అన్న జవాబు వస్తుంది. దినపత్రికలలో ఇటీవల ప్రచురిస్తున్న గ్యాస్ సమాచారం గమనిస్తే అన్ని గ్యాస్ ఏజెన్సీలు మే నెల రెండో వారం నుంచి మూడోవారం వరకు సరఫరా చేసినట్టుండగా, ప్రభుత్వ పౌరసరఫరాశాఖ నిర్వహిస్తున్న ఏపీసీఎస్‌సీ (బిపిసి), ఏప్రిల్ నెల చివరి వారం వరకే సరఫరా చేసినట్టు తెలుస్తోంది. మరి ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్న గ్యాస్ ఏజెన్సీలకు వస్తున్న స్టాక్ ఈ ఒక్క గ్యాస్ ఏజెన్సీకి ఎందుకు రావడంలేదో అర్థంకావడం లేదు. ఈ ఒక్క గ్యాస్ ఏజెన్సీ నుంచే ఇళ్ళకు సరఫరా సక్రమంగా లేదని వినియోగదారుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ అయినా, సరఫరాకు మాత్రం ఎటువంటి చర్యలు ప్రభుత్వ అధికారులు తీసుకుంటున్నారో ఏమో ఆ దేవుడికే తెలియాలి. ఈ సమస్యపై సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్‌గారు దృష్టిపెడితే మంచిదనిపిస్తోంది. వినియోగదారులను ఈ గ్యాస్ కష్టాల నుంచి గట్టెక్కించాల్సిన అవసరం ఉంది.

# కవితా కరదీపం చిన్ని నారాయణరావు "గుండె దీపం"

"మనిషిలోని ఆకుపచ్చ వెలుతురుకు, వేకువగీతం పాడగలిగాడంటే" నిస్సందేహంగా అతడు కవితా కరదీపిక పట్టుకున్న వేకువ పథగామి అయ్యే ఉంటాడు. కవిత్వాన్ని దీపంగా చేసి గుండె గదిలో వెలుగించగలిగాడంటే అతడు కవి చిన్ని నారాయణరావే.

సంస్థల ఖాతాలను సరిచేయగలిగిన సత్తా ఉన్నవాడే కాదు సమాజపు అసమానతల, వైరుధ్యాల ఖాతాలను సరిచేసే అక్షరదీపాలు వెలిగించి చీకట్లను పారద్రోలాలనే ఆలోచనలున్నవాడు నారాయణరావు.

"ఇప్పుడు ఇక్కడ యుద్ధం అనివార్యం. బ్రతుకు నిప్పుల సుడిగుండమైనప్పుడు, అంతా నీరవ నిశ్శబ్దం ఆవహించినప్పుడు మనిషి నిరాయుధుడైనా, పోరాటం తప్పదని తేల్చి తన కవితాక్షరాలను ఆయుధాలుగా మలచి సామాన్యుడి మెదడుకు అందిస్తున్నాడు.

మనిషికి మట్టికి ఎప్పటికీ చెరిగిపోని బంధాన్ని 'భూమి పుత్రులు'గా వివరిస్తూ "వాళ్ళు మట్టికి పరిమళాన్ని అద్దిన వాళ్ళు, మనసుల్లో అమృతభాండం వొలికిన వాళ్ళు" అంటూ ఏ పురుగులూ చొరబడలేని పల్లె రైతు కుటుంబాల మమతల, అనుబంధాల, ఆప్యాయతల పంటలను కళ్ళు చెమర్చేలా కవిత్వీకరించటం నారాయణరావుకే చెల్లు.

నేల మీద మసిలే మనుషులందరూ వెనక్కు తిరిగి చూసుకుని మురిసిపోగలిగే జీవనచిత్రం బాల్యం. బాల్యాన్ని 'పసిమిసిమితనం'గా భావిస్తూ "ఆ పసితనం నాకు కావాలి" కవితలో "రాత్రంతా కురిసిన వర్షం, ఆగిన తర్వాత చెట్టూ చేమా చేతులెత్తి ఆకాశానికి నమస్కరిస్తున్నట్టు పసినవ్వుల పరిమళాన్ని స్ఫురింపజేయగలిగాడంటే కవి ఎంతటి భావుకుడో ఒక్క పదచిత్రంతో అర్థం అవుతుంది. "నా మనసంతా కల్మషం లేని పసితనం పులుముతాను పసిమిసిమితనం అలుముకుంటాను" అంటూ సాహిత్య సేద్యంలో తన కల్మష రహిత మనస్సునూ, స్నేహాంకితమయే వ్యక్తిత్వాన్ని చెప్పకనే చెబుతాడు.

పక్షుల పండుగను సరికొత్త సంక్రాంతిగా 'విహంగ సందేశం' కవిత నిండా అలదిన తీరు కొంగల బారును చూచి పులికాట్ నవ్వినప్పటి సజీవ చిత్రంగా వుంటుంది. "కోటి ఆశల్ని చుట్టగా చుట్టి పతంగమై రెక్కల మాటున కొత్త ఊసుల్ని దాచుకొస్తుందనే" అంబరమంటిన సంబరాన్ని అక్షరాల్లోకి పొదిగింపగలిగాడు నారాయణరావు.

కవిత్వమే కాదు శీర్షికలు ఎంచుకోవటంలో కూడా నారాయణరావుది ప్రత్యేకశైలి. మచ్చుకి 'తండాలుడు' శబ్ధంలోనే అనేకానేక వ్యతిరేకతలు మన మనస్సుల్లో ముప్పిరిగొంటాయి. అప్పు పేరిట అప్పటికప్పుడు కుటుంబాలు కుటుంబాలుగా కూల్చివేయగల ఆతడి సత్తాను సరికొత్త శీర్షికతో అక్షరరీకరణ చేశాడు కవి.

గురిపెట్టి విసిరేది ఆయుధమని మనందరికీ తెలుసు. అది రాయో, కత్తో, కొడవలో, గొడ్డలో ఏదైతేనేం ఎదుటి వాడి ప్రాణాన్ని హరించేస్తుంది. కానీ తండాలుడి ఆయుధం ఇక్కడ నోటు. అది చంపదు జీవచ్ఛవాల్ని చేస్తుంది. ఒకరకంగా బూమెరాంగ్ వంటి ఆయుధం. 'తండాలుడు' విసిరిన నోటు ఋణగ్రస్తుడి కుటుంబాన్ని కూల్చి, పీల్చి, పిప్పిచేసి తిరిగి అతడి చేతికే చేర్తుంది. వడ్డీల పంటల్ని పండించే నూతన విత్తనం తండాలుడి నోటు. తండలు పేరిట వడ్డీ వ్యాపారులు జలగల్లా సామాన్యులను పీల్చి పిప్పి చేసే వైనాన్ని చిత్రీకరించిన తీరు అద్భుతం. నారాయణరావు 'గుండెదీపం' లోని కవితలు స్పృశించని విషయంలేదు. స్పర్శించని సందర్భంలేదు. వాల్‌మార్ట్ వంటి బహుళజాతి కంపెనీల పాదాల కింద నలిగి, కమిలి అదృశ్యమై పోబోతున్న 'చిల్లర వ్యాపారాలు' జీవన చిత్రాల్ని 'చిల్లర(అ)జెండా' కవితలో చక్కగా కవిత్వీకరించారు.




రచన : చిన్ని నారాయణరావు
94402 02942
వెల: 80/- పేజీలు: 135
ప్రతులకు:
ఎస్.వి.కృష్ణజయంతి
19-90, పి & టి కాలనీ, దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్ - 500 060.
సెల్. 92473 02882

సామాజిక సమస్యల్నే కాదు మానవీయతనూ... మనిషి తనకు అతి దగ్గరగా వచ్చే అనేక వస్తువులనూ కవిత్వీకరించి తన కవితకు పరిధులు, పరిమితులూ లేవని నిరూపించారు. 'దుప్పటి నా నేస్తం'తో

బాధలగాథల్ని మైమరపించి, నిద్రలోకి నడిపించే అమృతహస్తం అంటూ దుప్పటి ఎన్ని మానవీయ సందర్భాల్ని తనలోకి ఇముడ్చుకుంటుందో బహు చక్కగా చెక్కి చూపించాడు నారాయణరావు. "దుప్పటికి కన్నీటి విలువ తెలుసు, కన్నీటి కథలకు ఓదార్పు కావటం తెలుసు, ఆత్మీయ స్పర్శగా మారటం తెలుసు" తనతో పాటు ఎన్ని అనుభూతులను పంచుకుందో అంటూ ఆత్మీయతను దుప్పటి కోణం నుంచి చూడటమే కాదు. పోరాటానికి సమాయత్తం చేస్తుందని దుప్పటిని ఆత్మీయనేస్తంగా ప్రకటించటం నారాయణరావు కవిత్వంలోని గొప్పతనం.

కవితా సంపుటికి శీర్షికగా నిలచిన 'గుండెదీపం' కవితలో నారాయణరావు మనిషి మానవ బాంబై సంచరించాలి అని అనగలిగాడంటే అవినీతిపై అతడి పోరాటమేమిటో అర్థమవుతుంది. "వెలుగు సూర్యుడికి బొటనవేలు అడ్డం పెట్టి చీకటి సాగు చేస్తున్నది" అంటూ గొప్ప ప్రతీకను ప్రయోగించాడు. అవినీతి యవనికపై ధిక్కార సమరాన్ని సాగించాలి అంటూ అక్షరాలా అక్షర సమరం మొదలెడతాడు. గుండెదీపం అందరూ వెలిగించాల్సిన అవసరాన్ని అలవోకగా నొక్కి చెప్తాడు.

ప్రయాణీకుల ఆకలి యుద్ధాల్ని తీర్చే రాత్రించరుల ఖాళీ పేగుల కలవరింతలనూ... వాళ్ళ ఆత్మీయ సేవలనూ రైలు పరిభాషలో కవిత్వీకరిస్తూ మన సేవల్లో లోవర్ బెర్తులై తరిస్తూ వాళ్ళ ఆకలిని అప్పర్ బెర్త్‌లో జోకొడతారంటూ చక్కగా చెప్పిన తీరు రైలెక్కిన ప్రతీసారీ మనల్ని కదిలించి తీర్తుంది.

తన పయనంలో తనను కదిలించిన లేదా కనన కూతూహలం కలిగించిన ప్రతి వస్తువునూ కవితగా మలిచాడు నారాయణరావు. పోర్టరు వ్యవస్థను రద్దుచేయాలనే వార్తను చదివి "రైలు కబేళా" పేరిట కవిగా పోర్టర్లను ఆకర్షిస్తూ "వీళ్ళిచ్చే చేయూతతోనే కదా, అల చెలిహాలి కట్టకు చేరినట్లు ప్రయాణీకుడు గమ్యానికి చేరేది అంటూ అభినవభీములు అవుతున్నారంటూ ఎంతకీ మొర వినలేని ప్రభుత్వాన్ని బకాసురుడితో పోలుస్తాడు యుద్ధం తప్పదంటాడు.

"ఇక్కడ కాలం దగ్ధమైపోతోంది. ఎవరికీ అంతుచిక్కని విహంగమై విహాయసాన విహరిస్తోంది. అధునాతన వైరస్ మానవ సంబంధాల్ని కబళిస్తోంది. మమతానుబంధాల్ని కడతేరుస్తోంది" అంటూ మనందరి అరచేతి ప్రపంచాలై మనిషిని అదృశ్యం చేస్తున్న సెల్‌ఫోన్ కల్చర్‌ను నిరసిస్తాడు.


"చూబెడిది బుల్లితెరట చూపించెడివాడు అంతర్జాతీయుడట" అన్నట్లుగా పుస్తకాలు చదవటం మానేసి ఇంట్లో ఒకతరం టీవీలకూ.... మరొకతరం కంప్యూటర్‌కు అతుక్కుపోతే మిగిలిన మరోతరం ఎటుపోతోందో అనే అనమానాన్ని పటాపంచలు చేస్తూ 'పుస్తకం' శీర్షికగా పుస్తకం మినిషి మస్తిష్కాన్ని ఎంతగా ప్రభావితం చేస్తుందో ప్రపంచ పుస్తక ప్రపంచాన్ని మన కళ్ళ ముందు ప్రోదిచేశాడు.

ఇలా ఆధ్యాత్మికత, పర్యావరణం, నశిస్తున్న మానవతా విలువలు పదిమంది కలిసిన చోట... మాటలు పోగులుపడే చోట తల్చుకోగలిగిన తలుచుకుని పలవరించగల్గిన పంక్తులు ఎన్నో 'గుండె దీపం'లో.

ప్రతి ఉగాదినీ కవితాత్మకంగా ఆహ్వానిస్తూ కాలానికి కవితా కరవాలం చేతికిచ్చి సమాజ అసమానతలను పరిహరించమంటాడు ఆశావాది నారాయణరావు. ఇన్ని మాటలెందుకు నారాయణరావు వెలిగించిన గుండెదీపాన్ని మన కనుల ముందుంచుకుందాం.... దేహమంతా.... కాదు కాదు దేశమంతా... వెలుగులు నింపుకుందాం.

సమీక్షకులు: లోహితుడు, దాచేపల్లి. సెల్.94913 76488.

# బ్రహ్మాండంగా కామాక్షమ్మ బ్రహ్మోత్సవాలు




నెల్లూరుజిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జొన్నవాడలో కొలువై వున్న శ్రీ కామాక్షితాయి సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 27న జరిగిన రథోత్సవంలో భక్తులు విరివిగా పాల్గొని ఎండను కూడా లెక్క చెయ్యకుండా భక్తి పారవశ్యంతో రథాన్ని వీధుల వెంబడి లాగుతూ జయజయధ్వానాలు చేసారు. రథంలో శోభాయమానంగా కొలువైన అమ్మవారిని, స్వామి వారిని దర్శించిన మహిళా భక్తులు ఆనందపరవశులై మొక్కులు తీర్చుకున్నారు. రథం నిర్దేశిత స్థానానికి చేరుకున్న తదుపరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయకర్తగా వ్యవహరించిన దగదర్తికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు గోగుల వెంకయ్య అంతరాలయంలో సర్వశోభితంగా పుష్పాలంకరణ చేయించారు. ఎక్కడెక్కడ్నుంచో వచ్చిన భక్తులకు ప్రియదర్శిని అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు పందిళ్ళపల్లి అరుణమ్మ, శ్రీ కామాక్షితాయి అన్నదాన సత్రం సిబ్బంది, వారణాసి రాజ తదితరులు అన్నదానాలు చేసారు. ఐతే రథోత్సవంలో రథానికి మాత్రం ప్రతి ఏటా చేసేలాగా పుష్పాలంకరణ చేయకపోవడం భక్తులకు బాధ కలిగించింది. అంతేకాక ముందురోజు జరిగిన వెండినంది సేవకు ఉపయోగించిన పూలనే రథానికి వినియోగించడం తీవ్ర అసంతృప్తిని కలిగించింది. రథానికి పూలను సరఫరా చేయలేదని అధికారుల ఉవాచ. కాని బ్రహ్మోత్సవాల్లో ముందు జాగ్రత్తలు తీసుకొని తగు ఏర్పాట్లు చేసుకోవలసిన బాధ్యత వారికి లేదా అని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఆ రోజు రాత్రి కామాక్షమ్మ తల్లి గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ ఉత్సవమైన కల్యాణోత్సవం మరుసటి రోజు ఉదయం భక్తులకు కనులపండువ చేసింది. సాయంత్రం జరిగిన తెప్పోత్సవం సందడి సందడిగా భక్తులను ఆనందపరవశులను చేసింది.

# పద్మశ్రీ ఎంవైఎస్ ప్రసాద్‌కు ఆత్మీయ సత్కారం


సత్కారాన్నందుకుంటున్న ఎంవైఎస్ ప్రసాద్

సూళ్ళూరుపేటలోని శేషసాయి కల్యాణ మండపంలో ఈనెల 27న మున్సిపల్ కమీషనర్ నామా కనకారావు ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులు షార్ శాస్త్రవేత్త డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్ పద్మశ్రీ పురస్కారం పొందిన నేపథ్యంలో ఆయనకు ఆత్మీయ సత్కారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సత్కారం తన బాధ్యతను ఇనుమడింపచేస్తుందని, సూళ్ళూరుపేట ప్రజల అభిమానం వెల కట్టలేనిదని, జీవితాంతం ఈ అనుభూతిని తన గుండెల్లో పదిలం చేసుకుంటానని పేర్కొన్నారు. పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే పద్మశ్రీ పురస్కారం ఇంతకు ముందు షార్ డైరెక్టర్‌గా వుండిన కాటూరి నారాయణకు లభించగా ప్రస్తుతం మరొక తెలుగు తేజమైన ఎంవైఎస్ ప్రసాద్‌ను వరించడం ఎంతో ఆనందంగా వుందని పేర్కొన్నారు. అలాగే షార్ అధికారులు సూళ్ళూరుపేట అభివృద్ధికి పాటుపడుతుండడం, భారీగా నిధులు వెచ్చించి సూళ్ళూరుపేట రూపురేఖలు మార్చడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా తెలుగు ఉపాధ్యాయుడైన మల్లిశెట్టి శివప్రసాద్ వ్యవహరించగా, పలు సంఘాల ప్రతినిధులు డాక్టర్ ఎంవైఎస్ ప్రసాద్‌ను గౌరవంగా సన్మానించారు. సూళ్ళూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, నాయుడు పేట ఆర్డీవో ఎం.వి.రమణ, షార్ అసోసియేట్ డైరెక్టర్ వి.శేషగిరిరావు, కంట్రోలర్ జె.వి.రాజారెడ్డి, శాస్త్రవేత్త ఆదిశేషారెడ్డి, గ్రూప్ డైరెక్టర్ పి.విజయ సారథి, వైఎస్సార్సీపీ నేతలు దబ్బల రాజారెడ్డి కాళంగి ప్రభాకర్, మాజీ సర్పంచ్ తన్నీరు శేషగిరిరావు, వాకిచర్ల శాంతాయ్, ఛాంపియన్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ADMISSIONS - 2014
B.E/ B.Tech
(All Branches)
Chennai Top Colleges
Konda Reddy
098416 05100 (TN)

## అధికారులకు
## ఎన్నికల సిఇఓ అభినందనలు


ఎన్నో ఒత్తిళ్లు ఎదురైనా సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించారని జిల్లా అధికారులను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్ అభినందించారు. బుధవారం తిరుపతిలో ఆయన నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ రేఖారాణి, శిక్షణ జేసీ ఇంతియాజ్, ఏఎస్పీ రెడ్డి గంగాధర్‌లు హాజరయ్యారు. తిరుపతి, నెల్లూరు పార్లమెంటు స్థానాలతో పాటు అసెంబ్లీ నియోజకవర్గాలకు కూడా ఎక్కడా ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరుగకుండా చర్యలు తీసుకున్నారన్నారు. ఎథికల్ ఓటింగ్ పై అవగాహన పెంచడంలో అధికారులు చూపిన పనితనాన్ని భన్వర్‌లాల్ కొనియాడారు.

## ప్రిన్సిపాళ్ల సమావేశం

జిల్లాలో గుర్తింపు పొందిన కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం ఈ నెల 7వ తేదీ నెల్లూరులోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతుందని బి.సి సంక్షేమ శాఖాధికారి వై.సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2007 నుండి ప్రతి కళాశాలకు మంజూరు చేసిన నిధులకు సంబంధించి యూసి సర్టిఫికేట్లను అందజేయాలని, ఇప్పటికే ప్రతి కళాశాలకు 16ఫాంలను జారీ చేసామని, వాటిని పూర్తి చేసి ఇవ్వాలని ఆయన కోరారు.

## సంతాపం

ఆథ్యాత్మికవేత్త, విశ్రాంత వ్యవసాయ శాఖ సంచాలకులు గోవుల చెంగలరావు మే26వ తేదీన స్వర్గస్థులైనారు. ఆయన మృతిపట్ల టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్ కో-ఆర్డినేటర్ శ్రీహరి, టిటిడి ధర్మప్రచార మండలి సభ్యులు ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు.



# రాజా నరేంద్ర మోడీ... కాంగ్రెస్ సాలభంజికల కథ

శ్రీను గల్పిక

అది గుజరాత్ రాజధాని అహ్మదాబాద్. దేశానికి కాబోతున్న ప్రధాని నరేంద్ర మోడీ తన తల్లి హీరాబెన్ ఉంటున్న ఇంటికి వచ్చాడు. అమ్మా, నేను ఈ దేశానికి ప్రధాని కాబోతున్నాను, మన్మోహన్ సింగ్‌లా కాకుండా నెహ్రూ, ఇందిర, వాజ్‌పేయి వంటి వారిలా దేశాన్ని పాలించే శక్తి కలిగేలా ఆశీర్వదించమని కోరాడు. ఆమె చల్లని చేతులతో దీవించింది. ఇంట్లో ప్రత్యేకంగా చేసిన స్వీట్స్‌ను మోడీకి తినిపించింది. గుజరాత్‌ను వదిలి వెళుతున్న మోడీకి మనసులో ఏదో బాధ... ఆరోజు తన తల్లి వద్దే ఉండాలనుకున్నాడు. ఆమె ఒళ్లో తల పెట్టుకుని... అమ్మా, చిన్నప్పుడు కథలు చెప్పి నిద్రపుచ్చే దానివి కదా... రేపటి నుండి నేను ఢిల్లీలోనే వుంటాను, ఇక నీ నోటి నుండి కథలు వినే అవకాశం ఎప్పుడు దక్కుతుందో... ఏదన్నా కథ చెప్పమ్మా అని అడిగాడు. అప్పుడు హీరాబెన్ విక్రమార్కుడు కథ చెప్పసాగింది. విక్రమార్కుడు సింహాసనాన్ని అధిష్టించడానికి పోతుంటే... సాలభంజిక బొమ్మలు వరుసగా విక్రమార్కుడికి ఒక్కో కథను చెప్పి ప్రశ్నలు వేస్తూ వాటికి సమాధానాలు చెబితేనే సింహాసనాన్ని అధిరోహించడానికి అర్హుడవుతావని చెబుతాయి. తన తల్లి చెప్పే కథను వింటూనే నరేంద్ర మోడీ నిద్రలోకి జారుకున్నాడు.

★★★★★

అది ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం. రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణస్వీకారం చేసాక మోడీ నేరుగా అక్కడకు వచ్చాడు. అక్కడ కుర్చీలో కూర్చుని బాధ్యతలు స్వీకరించాలి. మోడీ కారు దిగాడు. పిఎం ఆఫీసులో వున్న కుర్చీ వద్దకు వెళుతుండగా అక్కడ వరుసగా బొమ్మలున్నాయి. మొదటి బొమ్మ 2జీస్కాం నిందితుడు రాజాది. రాజా బొమ్మ వుండి... నరేంద్ర మోడీ, ప్రధానమంత్రివి అయ్యి ఏం పీకుదామనుకుంటున్నావ్... నీకు 2జీ స్పెక్ట్రం స్కాం చేయడం వచ్చా, లక్షల కోట్లు దిగమింగడం వచ్చా... పెళ్లాం, బిడ్డలతో పనిలేని వాడివి... కోట్ల ఆస్తులపై ఆశలేనివాడివి... ప్రధానమంత్రి పదవికి నీవు అర్హుడవా... ఒక్కసారి ఆలోచించు అని ప్రశ్నించింది. మోడీ ఆ బొమ్మ మాటలు పట్టించుకోకుండా ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ చిదంబరం బొమ్మ వుంది. మోడీజీ, పదవులు అంటే బంధువులు, ఆస్తులు వంటి వాటితో ముడిపడిన అంశం. మన చేతిలో పదవి వున్నప్పుడే మన బంధువులను, స్నేహితులను కోట్లకు అధిపతులను చేయాలి. మన స్నేహితులైన వ్యాపారుల వేలకోట్ల రూపాయల అప్పులను మాఫీ చేయాలి, దేశ ఆర్థిక విధానాలన్నింటిని మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఇలా చేయగల సత్తా నీకుందా? అలా లేనప్పుడు నీకెందుకు ప్రధాని పదవి అని ప్రశ్నించింది. మోడీ దానిని పట్టించుకోకుండానే ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ విలాస్‌రావ్‌దేశ్‌ముఖ్ బొమ్మ వుండి... రాజా, నరేంద్ర... ఏం ఇరగదీద్దామని ప్రధాని పీఠం ఎక్కబోతున్నావ్... అధికారాన్ని అడ్డం పెట్టుకుని కుంభకోణాలు ఎలా చేయాలో తెలుసా? సైనికులకు ఇచ్చిన ఇళ్లను బినామీ పేర్లతో ఎలా సంపాదించుకోవాలో తెలుసా? అసలు ఆదర్శ్ హౌసింగ్ స్కాం ఎలా జరిగిందో తెలుసా... ఏం తెలుసని ప్రధాని కావాలనుకుంటున్నావని ప్రశ్నించింది. నరేంద్ర మోడీ అయినా ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ సురేష్ కల్మాడి బొమ్మ మాట్లాడుతూ... క్రీడల్లో ఎవరన్నా పతకాలు సాధిస్తారు... కాని నేను కోట్ల రూపాయలు సంపాదించాను తెలుసా... చెత్తబుట్టను బజారులో కొంటే వెయ్యిరూపాయలు... కామన్‌వెల్త్ క్రీడల్లో ఒక్కో చెత్తబుట్టకు అద్దె 8వేల రూపాయలు కట్టాను... అదన్నా తెలుసా... క్రీడల్లో కూడా వేలకోట్ల కుంభకోణాలు చేయొచ్చని ప్రపంచానికి చాటాను... ఈ టాలెంట్ నీకు ఉందా... ఉంటేనే ఆ సీటు ఎక్కు అని చెప్పింది. మోడీ వినీవిననట్టే ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ శిబుసోరెన్ బొమ్మ వుండి... బొగ్గుస్కాం గురించి తెలుసుకున్నావా? ప్రధానమంత్రిని మరబొమ్మగా మార్చి బొగ్గు బ్లాకులను మాకు కావాల్సిన వారికి సలీసుగా ఇచ్చేసిన కుంభకోణం కథ గురించి తెలుసుకున్నావా? ప్రధానివైతే నువ్వు కూడా ఇలాగే బొగ్గుబ్లాకులను కళ్లు మూసుకుని కేటాయించగలవా? అని ప్రశ్నించింది. ఆ మాటలు విని మోడీ అధైర్య పడక ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ దిగ్విజయ్‌సింగ్ బొమ్మ వుండి... పెళ్లి చేసుకున్న పెళ్లాంతోనే రెండ్రోజులు కూడా కాపురం చేయనివాడివి... నీకు పీఎం పోస్ట్ అవసరమా... 65ఏళ్ల వయసులో కూడా నన్ను చూడు... లవర్‌ను మెయింటేన్ చేస్తున్నాను... రేపోమాపో రెండో పెళ్లి చేసుకుంటాను. అధికారంలో వుంటే ఇవన్నీ చేయాలి. ఇవేమీ చేతకానివాడివి నీకెందుకు ప్రధానమంత్రి పదవని ప్రశ్నించింది. మోడీ ఆ మాటలు వింటూనే ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ సుశీల్‌కుమార్ షిండే బొమ్మ వుంది. ఆ బొమ్మ... నీకు రాష్ట్రాలను ఎలా అడ్డగోలుగా విభజించాలో తెలుసా... రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పార్లమెంటులో ఎలా విభజన బిల్లు ప్రవేశపెట్టాలో తెలుసా? ఒక ప్రాంతంలో ఎంపీ సీట్లు కావాలనుకున్నప్పుడు ఇంకో ప్రాంతం వారిని ఎలా నాశనం చేయాలో తెలుసా... ఇవన్నీ తెలుసుకున్న తర్వాతే ఆ సీటులో కూర్చోమని చెప్పింది. మోడీ లెక్కచేయకుండా ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ రాబర్ట్ వాద్రా బొమ్మ వుంది. డిఎల్‌ఎఫ్ భూముల కుంభకోణం గురించి తెలుసుకున్నావా... అత్త చేతిలో అధికారం వుంటే అల్లుడికి రాజ్యాలకు రాజ్యాలే రాసివ్వవచ్చనే విషయం తెలుసుకున్నావా? కుంభకోణాలకు అడ్డుపడే అధికారులను ఎలా ముగించవచ్చుననేది చూసావా... ఇవన్నీ చేయగల సామర్థ్యం నీకుంటేనే సింహాసనం వైపుకు కదులు అని చెప్పింది. మోడీ పట్టించుకోకుండా ఇంకో మెట్టు ఎక్కాడు. అక్కడ ఓ బొమ్మ వుంది. కాని ఏం మాట్లాడడం లేదు... మోడీ ఆ బొమ్మ వైపు తదేకంగా చూసాడు. అది మన్మోహన్ సింగ్ బొమ్మ అని గ్రహించాడు. అంతలో మన్మోహన్ తర్వాత వున్న బొమ్మ చేతిలో రిమోట్ ఆన్ అయ్యింది. అప్పుడు మన్మోహన్ బొమ్మ నుండి 'బీప్' అనే శబ్దం వచ్చింది. మన్మోహన్‌సింగ్ బొమ్మ అప్పుడు మాట్లాడుతూ... మోడీజీ... మనకు పదవులిచ్చిన వారి పట్ల ఎలా వినయవిధేయతలు చూపాలో నీకు తెలుసా? దేశంలో అవినీతి కుంభకోణాలు జరుగుతుంటే చూసీ చూడనట్లు పోవాలనే విషయం నీకు తెలుసా? దేశంలో ఆకలి కేకలు వినపడుతుంటే ప్రధానమంత్రి చెవులు మూసుకోవాలి... తీవ్రవాద దుశ్చర్యలు జరుగుతుంటే కళ్లు మూసుకోవాలి... అవినీతి అక్రమాలను ప్రశ్నించకుండా నోరుమూసుకోవాలి... ప్రధానమంత్రి పని అది. అవన్నీ చేతనైతే ఆ సింహాసనం ఎక్కు, లేదంటే మూసుకుని వెనక్కిపో అని చెప్పింది. అయినా మోడీ మొండిగా ముందుకు అడుగేసి సింహాసనం ఎక్కబోయాడు. అప్పుడు అక్కడ నిలుచున్న సోనియాబొమ్మ జుట్టు విరబోసుకుని మోడీపై విరుచుకుపడుతూ... నీకు బొమ్మలు చెప్పిన విషయాలన్నీ చెవికెక్కలేదా... ఏం పొడుద్దామని ఇక్కడకు వచ్చావ్... అవినీతి, కుంభకోణాల గురించి తెలియని వాడివి... నీకే అర్హత వుంది ఈ సింహాసనం ఎక్కడానికి... ఇది మా కుటుంబం రిజర్వుడ్ చేసుకున్న సీటు... మా రాహుల్‌ను ఇందులో కూర్చోబెట్టాలనుకున్నా... నువ్వొచ్చి మా సింహాసనాన్ని కాజేస్తావా... పో... ఇక్కడ నుండి వెళ్లిపో... అని పెద్దగా అరవసాగింది. ఆ అరుపులకు మోడీ 'కెవ్‌వ్' మంటూ కేకపెడుతూ లేచాడు. ఆయనకు ఒక్క నిమిషం ఏమీ అర్థం కాలేదు. కళ్లు తెరచి చూస్తే ఎదురుగా ఏ బొమ్మలూ లేవు. తన తల్లి ఒడిలోనే వున్నాడు. అంటే అప్పటిదాకా తనకు వచ్చింది కల అని గ్రహించాడు. నిద్రపోయే ముందు తన తల్లి 'విక్రమార్కుడు – సాలభంజికల' కథ చెప్పడంతో... అది వింటూ నిద్రలోకి జారుకున్నాను కాబట్టి కల కూడా అలాగే వచ్చిందని గ్రహించాడు. ఆయన అరుపుకు హీరాబెన్ ఉలిక్కిపడి... ఏమైంది నాయనా అని అడిగింది. ఏం లేదమ్మా పీడకల వచ్చిందని చెప్పి మంచినీళ్లు తాగి మళ్లీ పడుకున్నాడు.

## కదంబం

### ఈ జబ్బుకు మందేదీ

దాట్ల దేవదానం రాజు
యానాం. 94401 05987

నువ్వు ఎదుగుతావు
నీ చుట్టూ కొంతమేర చిట్లిన చూపులు
కళ్ళు చికిలిస్తాయి రెప్పల్ని సాగదీస్తాయి.

నిభిడాశ్చర్యంతో నింగికి ఎగురుతావు
నేలబడి కొన్ని కాళ్ళు దొర్లుతాయి
వేలి మెటికలు విరుచుకుని శాపనార్థాలు
పలుకుతాయి.

శిఖరాగ్రాన నుంచుని ఆత్మవిశ్వాసాన్ని
ప్రకటిస్తావు
రక్తాలు మరుగుతాయి కళ్ళు ఎర్రబారతాయి
నిద్రలేమిలో గిలగిల కొట్టుకుంటూ
భుజాలకు బురద నెత్తుకుని జిమ్మడానికి
చూస్తాయి.

నీ చుట్టూ తేజో వలయాల పరిభ్రమణ
కొన్ని గుండెలు బరువెక్కి చావాలనుకుంటాయి
దిక్కు తోచదు చీకటిలో మగ్గిపోతాయి

నువ్వు ఊరుకోవు విశ్వరూపం చూపుతావు
కొన్ని వెన్నులు విరుగుతాయి డీలా పడతాయి
ఆనక ఆశక్తతతో మూలన పడతాయి.

అంతరిక్షంలో నక్షత్రమై విహరిస్తావు
ఇంకా కొన్ని దేహాలు
ఒళ్ళంతా సూదులు గుచ్చుకుని విలపిస్తాయి
ప్రతిబింబం చూసుకుంటూ అద్దం
పగలగొడతాయి.

నీది రోగమేనని ఏ వైద్యుడూ చెప్పడు
నిన్ను నయం చేసే మందులుండవు
నేను నిన్ను కాపాడలేను
నీవు అగ్గిలో కాలిపోవడాన్ని నివారించలేను.

### వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

## ఉగాది రచనల పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు గత మార్చి 2014లో నిర్వహించిన 19వ ఉగాది ఉత్తమ రచనల పోటీలో బహుమతి పొందిన వారిలో భారతదేశం నుంచి విజేతలైన వారి బహుమతి ప్రదానోత్సవం జూన్ 1న హైదరాబాద్ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాజ గానసభ ప్రాంగణంలో శ్రీ కళాసుబ్బారావు వేదికపై సాయంత్రం 6గంటలకు జరుగుతుంది. ఈ ఉత్సవంలో విజేతలచే బహుమతి పొందిన రచనల స్వీయరచనాపఠనం వుంటుంది.

### ఆహ్వానిత 19వ ఉగాది ఉత్తమ రచన విజేతలు

గంధం యాజ్ఞ్యవల్క్యశర్మ(నరసరావుపేట), భరత్‌భూషణ్‌రెడ్డి (హైదరాబాద్), టి.నవీన్ (హైదరాబాద్), భండారు విజయ (హైదరాబాద్), బి.మెర్సీమార్గరేట్ (హైదరాబాద్), కుడికాల "సరోజనార్ధన్" వంశీధర్, (హనుమకొండ), కామేష్‌పూళ్ళ (యానాం), చెన్నూరు నరేంద్రనాథ్(కలకత్తా), శివ్వాలా గోవిందరావు, కర్రి రఘునాథ శంకర్(యలమంచిలి), మల్లిపూడి రవిచంద్ర (హైదరాబాద్), ప్రసూన రవీంద్రన్ (శేరిలింగంపల్లి) గొర్లె హరీష్ (కాకినాడ), దోర్నాదుల సిద్ధార్థ (పలమనేరు), మోహిత కౌండిన్య (హైదరాబాద్), ఎస్.వి.కృష్ణజయంతి (హైదరాబాద్, నగేష్ బీరెడ్డి (రామగిరి).

అత్యధికంగా యువతీయువకులే "సాహిత్య" విజేతలుగా పాల్గొంటున్న ఈ పురస్కార ప్రదానోత్సవానికి అందరూ సకుటుంబ సమేతంగా వచ్చి విజేతల రచనలని వారి గొంతుకలలోనే విని ఆనందించమని తెలుగు సాహిత్యాభిమానులందరిని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వంశీరామరాజు కోరుతున్నారు.

## వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు



జై ఆంజనేయం, ప్రసన్నాంజనేయం, అంటూ ఈనెల 23న హనుమజ్జయంతి సందర్భంగా నెల్లూరులోని నలుమూలలా వున్న ఆలయాలలో భక్తులు ఆంజనేయస్వామికి వైభవంగా పూజలు నిర్వహించారు. దర్గామిట్టలోని శబరి శ్రీరామక్షేత్రంలోని ప్రసన్నాంజనేయ స్వామికి ఉదయం లక్ష మల్లెల అర్చన సాయంత్రం వెండి తమలపాకుల సమర్పణ, పూలంగిసేవలు నిర్వహించారు. ఉభయకర్తలుగా పలగాటి శ్రీనివాసులురెడ్డి సుశీలమ్మ, పిడూరు సుబ్బారెడ్డి, అరుణమ్మ, గొర్ల కౌసల్యమ్మలు వ్యవహరించారు. కార్యక్రమాలను ఛైర్మెన్ చెన్నూరు వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షించారు. పొదలకూరురోడ్డులోని వెంకయ్యస్వామి ఆలయంలోని అభయాంజనేయస్వామి, గాంధీనగర్‌లోని కృష్ణమందిరంలో గల ఆంజనేయ స్వామి, మైపాడుగేటు సమీపంలోని సీతారామాంజనేయస్వామి, పప్పుల వీధిలోని ప్రసన్నాంజనేయస్వామి, ఫత్తేఖాన్‌పేటలోని పంచముఖ ఆంజనేయ స్వామి, పెద్దాసుపత్రి దగ్గరగల సంజీవరాయ ఆంజనేయస్వామి బొందిలి వీధిలోని శ్రీ హనుమాన్‌జీ రాయాజీ వీధిలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయాలలో విశేషపూజలు నిర్వహించారు.

## మధురకవి మోచర్ల రామకృష్ణయ్య 110వ జయంతి

నెల్లూరు వర్ధమాన సమాజంలో ఈ నెల 27న మధురకవి మోచర్ల రామకృష్ణయ్య 110వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ ప్రచురణల విభాగాధిపతి విద్వాన్ శ్రీమాన్ ముదివర్తి కొండమాచార్యులు మోచర్ల కవితా వైభవంపై మాట్లాడుతూ దశాబ్దాల క్రితమే సంస్కృతికి పెద్దపీట వేసేలా మోచర్ల తన కవిత, పద్యరచన, గానంతో ప్రాణం పోసారని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఔత్సాహికునికి తనవంతు సహకారం, ప్రోత్సాహం అందించి ఆయన అందరి మన్ననలు పొందారన్నారు. ఈ సందర్భంగా కొండమాచార్యులను వర్ధమానసమాజం అధ్యక్షకార్యదర్శులు వంటేరు వెంకటకృష్ణారెడ్డి, మజ్జిగ ప్రభాకర్‌రెడ్డిలు గౌరవంగా సత్కరించారు. కార్యక్రమంలో దుగ్గిశెట్టి వెంకటరమణయ్య, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేషం



అశ్వని, భరణి, కృతిక 1 పాదము

అనుకున్న పనులు కొద్ది ఇబ్బందులతో నెరవేరుతాయి. ఆర్థికస్థితి బాగుండినా కొన్ని ప్రత్యేక అవసరాలకు ఋణం చేయవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. వ్యవహారములలో, ఆర్థిక లావాదేవీలలో జాగ్రత్త వహించండి. ఏ విషయంలో కూడ మనస్థిమితముండదు. గాయాలు తగిలే ప్రమాదముంది. చెల్లింపులు సకాలంలో జరుపుతారు.

## కన్య



ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు

అనుకున్న పనులు, ఆగిపోయిన పనులు మరల సవ్యంగా సాగుతాయి. మిమ్మల్ని కాదనుకొన్న వారే మరల మీకు సన్నిహితులౌతారు. వృత్తి వ్యాపారాలలో ఆదాయము పరవాలేదనిపిస్తుంది. గృహ, వస్తు వాహన రిపేర్లుంటాయి. స్త్రీలకు అనారోగ్య బాధలుంటాయి. చిన్న వ్యాపారులకు ఆదాయం బాగుంటుంది. ఉష్ణ బాధలు, శరీరానికి గాయాలు తగలవచ్చును.

## వృశ్చికం



విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఆదాయ వ్యయాలలో తేడాలుండి, ఆర్థిక ఇబ్బందులనెదుర్కొంటారు. వ్యాపారవృద్ధి అవకాశాలు చేజారిపోవచ్చును. వృత్తిపరంగా జీవనము కలవారికి, చిరువ్యాపారులకు రాబడి సంతృప్తికరం. బంధుమిత్రులతో మనస్పర్థలు రాకుండా చూచుకొనాలి. ఆరోగ్యం సరిగా ఉండదు. వస్తు నష్టం, డబ్బు నష్టం ఉంటుంది. అధికారులకు ఉద్యోగులకు బాధ్యతల మార్పు, స్థానచలనం ఉంటుంది.

## వృషభం



కృతిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశీర్ష1, 2పాదాలు

వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి, సమర్థత బాగుంటుంది. ఆదాయం స్వల్పంగా, గతంకంటే పెరుగుతుంది. తొందరపాటు నిర్ణయాలు, సమాధానములు ప్రదర్శించవద్దు. మీ పనులకు ఆలోచనలకు ప్రణాళికలు రూపొందించుతారు. ఉద్యోగార్థులకు చక్కని అవకాశాలు లభిస్తాయి. శుభకార్య నిర్ణయాలలో, ప్రయాణాలలోను శ్రమ పడతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడగలవు.



## బ్రహ్మశ్రీ స్వయంపాకుల శ్రీనివాసులు

బాలాజీనగర్, నెల్లూరు

# రాశి - మీ వాసి

తేది. 30.05.2014 నుండి

తేది. 05.06.2014 వరకు

ఈ వారం మేషంలో శుక్రకేతువులు, వృషభంలో రవి, మిథునంలో గురుబుధులు, మిథున కర్కాటక సింహరాశుల్లో చంద్రుడు, కన్యలో కుజుడు, తులలో శనిరాహువులు సంచరిస్తారు.

**పంచాంగము:**

**ముహుర్తము: తేది 4 బుధవారం ఉదయం గంట 9.00నుండి 10.50లోగా మఘనక్షత్ర కర్కాటకలగ్నము వివాహ వ్యాపారాలు.**

**జ్యేష్ఠ మాస శుక్ల పక్ష తిథులు**

| | | | |
|---|---|---|---|
| తేది. 30 | శుక్ర | విదియ | రా॥గం.12.37వ॥ |
| తేది. 31 | శని | తదియ | రా॥గం.2.00వ॥ |
| తేది. 01 | ఆది | చతుర్థి | రా॥గం.3.47వ॥ |
| తేది. 02 | సోమ | పంచమి | పూర్తిగా |
| తేది. 03 | మంగళ | పంచమి | ఉ॥గం.5.50వ॥ |
| | పిదప | షష్ఠి | పూర్తిగా |
| తేది. 04 | బుధ | షష్ఠి | ఉ॥గం.7.50వ॥ |
| తేది. 05 | గురు | సప్తమి | ఉ॥గం.9.43వ॥ |

## ధనుస్సు



మూల, పూర్వాషాఢ, ఉ.షాఢ 1 పాదము

ఆర్థికంగా ఇతరులకు సహాయపడటం, పెట్టుబడులు పెట్టడం వల్ల ఖర్చులు పెరుగుతాయి. అసోసియేషన్లు, కమిటీల సమావేశాలలో మీసూచనలకు గుర్తింపు, మీకు గౌరవముంటుంది. వృత్తి వ్యాపావర్గాలకు ఆదాయం బాగుంటుంది. లౌక్యంగా అనుకున్న పనులు నెరవేర్చుకొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభకార్యాలు నిర్ణయంకాగలవు. వైద్యఖర్చులు అదనంగా ఉండును.

## మిథునం



మృగశీర్ష 3,4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3పాదాలు

ఆర్థికపరంగా అభివృద్ధి, వృత్తివ్యాపారాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించడం, ఆదాయం పెరగడం ఉంటుంది. ప్రభుత్వ అనుమతులు ఆలస్యం కాగలవు. సోదరవర్గానికి సమస్యలుండవచ్చును. సొంత పనులను విజయవంతంగా నిర్వహిస్తారు. ఆందోళనలు, ఆలోచనలు సర్దుకొని స్థిమితపడతారు. నిరుద్యోగులకు అవకాశాలు మంచివి లభించగలవు. గృహ, స్థలమార్పులుండగలవు.

## మకరం



ఉ.షాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1, 2 పాదాలు

వచ్చిన ఆదాయం ఏదో ఒకరూపంలో ఖర్చు అవుతుంటుంది. గడచిపోయిన విషయాలు లేవనెత్తి మాట పట్టింపులు, వివాదాలు బంధువులతో ఏర్పడవచ్చును. ఆత్మీయమిత్ర బంధువర్గముకు అనారోగ్య బాధలుంటాయి. కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ. వ్యాపారవృద్ధి అవకాశాలు సన్నగిల్లుతాయి. ఉద్యోగులకు క్రొత్త బాధ్యతలు పెరగడం ఉంటుంది.

## కర్కాటకం



పునర్వసు 4 పాదం, పుష్య, ఆశ్లేష

ఆర్థిక విషయాలలో కొద్ది ఇబ్బందిపడతారు. వ్యాపార అవకాశాలు చేజారిపోవచ్చును. ఆదాయానికి తగ్గట్టు ఖర్చులు సిద్ధంగా ఉంటాయి. బంధువర్గంతో విభేదాలు, సూటిపోటి మాటలుపడటం జరుగుతుంది. ఆర్థికేతర వ్యవహారాలు పనులు సవ్యంగా జరుగుతాయి. సంప్రదింపులు ఒప్పందాలకు అనుకూల సమయమిది. ప్రభుత్వ అనుమతులు, బ్యాంకు ఋణాలు కష్టంమీద సంపాదిస్తారు.

## కుంభం



ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిష, పూ.భాద్ర 1,2,3 పాదాలు.

వృత్తి ఉపాధి పథకాలలో నిలద్రొక్కుకుంటారు. వ్యాపారములందు పెరుగుదల, ఆదాయం బాగుంటుంది. వ్యాపారాలు, ఆర్థిక వ్యవహారాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. బాకీల చెల్లింపులు నిలబడిపోతాయి. కోర్టుకేసులు కొంత ఊరట కలిగిస్తాయి. గృహనిర్మాణ రంగాలవారు, కాంట్రాక్టర్లుకు వర్కర్లతో ఇబ్బందులుంటాయి. ఇతరులు మీపై పరోక్ష విమర్శలు చేస్తారు.

## సింహం



మఖ, పుబ్బ, ఉత్తర 1పాదము

ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తి వ్యాపారాలలో ఆదాయం పెరుగుతుంది. వివాహ నిర్ణయాలు, అనుకోని ప్రయాణాలుంటాయి. అనుకున్న పనులను పట్టుదలతో సాధించుకొంటారు. బంధుమిత్రుల రాకపోకలు, పెద్దలతో పరిచయాలుంటాయి. అధికారులకు ప్రమోషన్ స్థానమార్పులుంటాయి. ఉద్యోగులు పబ్లిక్‌తో, అధికారులతో జాగ్రత్తగా ఉండండి. బాంధవ్యాలు బలపడతాయి.

## తుల



చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

కుటుంబ వ్యవహారాలను సర్దుబాటు చేసుకొనిపోయే సామరస్యమును ప్రదర్శించండి. బంధువర్గంలో ఒకరి అనారోగ్య వార్త వింటారు. అనుకున్న పనులు ఆటంకాలతో జరగడం వల్ల టెన్షన్ పడుతుంటారు. క్రొత్త వ్యాపార ప్రారంభములకు, నూతన పెట్టుబడులకు నిర్ణయాలు గైకొనే అవకాశాలుంటాయి. వాహనాలు నడిపేవారు, యంత్రాలతో, కరెంట్‌తో పనులు చేసేవారు జాగ్రత్తగా ఉండాలి.

## మీనం



పూర్వాభాద్ర 4 పాదం, ఉ.భాద్ర, రేవతి

ఆర్థిక వత్తిడుల నుండి తాత్కాలిక ఉపశమనం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలలో వ్యాపకం అభివృద్ధి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. అనుకున్న పనులకు ఆటంకాలు వచ్చినా, తొలగించుకొంటూ ముందుకు సాగుతారు. ముఖ్య వస్తువులు, గృహావసరాలను కొనుగోలు చేస్తారు. దూరప్రయాణాలు నిర్ణయంకాగలవు. ఆత్మీయ బంధువులను కలుసుకొంటారు.

# అటు వడగాలులు.. ఇటు ఈదురుగాలులు

ఇవేం ఎండలు బాబోయ్!..సూర్యుడే ఏకంగా నేలమీదికి నడిచొస్తున్నట్లుగా వుంది. నేల నిప్పుల గుండంలాగా వుంది. గత వారం రోజులుగా ఎండలు మంటల్ని ఎగదోస్తున్నట్లుగా వున్నాయి. వీధుల్లోకి వస్తే చాలు ముఖం మీద ఎవరో నిప్పులు చల్లినట్లు ఒకటే మంట. అసలే రోహిణీ కార్తె. రోహిణిలో ఎండల దెబ్బకు రోళ్ళు కూడా పగిలిపోతాయని పెద్దలు చెప్తుండేది..ఇప్పుడు అందరికీ అనుభవంలోకి వస్తోంది. గతంలో ఎంత ఎండాకాలమైనా 30 డిగ్రీల నుంచి 35 దాకా వుండేది.. ఇప్పుడు ఏకంగా 35 డిగ్రీల నుంచి ప్రారంభం అన్నట్లుగా ఎండ మండిపోతోంది. భానుడి భగభగలకు జిల్లా అట్టుడికిపోతోంది. గత వారం రోజుల్లోనే 40 నుంచి 43డిగ్రీల దాకా ఎండ మండడంతో ప్రజలు గ్రీష్మతాపానికి శోష తప్పినట్లు అయిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండ భగ్గుమంటోంది. ఈ ఎండల దెబ్బకు జనం వీధుల్లోకి రావడమే లేదు. తప్పనిసరి పని వుంటే తప్ప, బయట అడుగుపెట్టడానికి జనం భయపడిపోతున్నారు. జిల్లాలో ఈ వడగాడ్పులకు మృత్యువాత పడేవారి సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతోంది.

### ప్రకృతి కన్నెర్ర - రైతన్నల లబోదిబో



ఒక్క ఆదివారం రోజునే అల్లూరు, పెళ్ళకూరు, కావలి రూరల్, బిట్రగుంట మండలాల్లో వేడిగాడ్పులకు వడదెబ్బకు గురై మొత్తం అయిదుగురు మృతి చెందినట్లు సమాచారం. పెరుగుతున్న గ్రీష్మతాపానికి తట్టుకోలేక, కొండాపురం మండలంలోని చింతల దీవి పశుగణాభివృద్ధి క్షేత్రంలో20 గొర్రెపిల్లలు చనిపోయాయి. దీనికి తోడు ఈ కరెంట్ కష్టాలు ఎప్పుడు తీరుతాయో ఏమో!..ఎడాపెడా కరెంట్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇళ్ళలో ఫ్యాన్లు తిరక్క.. ఒకటే ఉక్కపోత. పగలూ, రాత్రీ తేడా లేకుండా విధిస్తున్న ఈ దిక్కుమాలిన కరెంట్ కోతలతో జనానికి దిక్కుతోచని స్థితి అయిపోతోంది. పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ విద్యుత్‌కోతలతో అటు ప్రజలు, ఇటు రైతులు నానా బాధలు పడుతున్నా పట్టించుకునే దిక్కులేకుండా పోతోంది. ఈ వేడిగాలులతో వడగాడ్పులతో ముసలీముతకా పడే బాధలు, శిశువులు, చిన్నారులు పడే యాతనలు వర్ణనాతీతం.

ఈ బాధలిట్లా వుంటే, గత నాలుగైదు రోజులుగా మెట్ట ప్రాంతాల్లో వీస్తున్న ఈదురుగాలులు రైతుల కొంపలు ముంచుతున్నాయి.. ముఖ్యంగా వెంకటగిరి, గూడూరు, పొదలకూరు. కలువాయి, బాలాయపల్లి, డక్కిలి తదితర మండలాల్లో చేతికందివస్తున్న నిమ్మకాయలు, మామిడి కాయలు ఈదురుగాలుల ధాటికి నేలకు రాలిపోతుండడంతో రైతులు లబోదిబోమంటున్నారు. రైతు కష్టార్జితమంతా ఇలా గాలి దెబ్బకు హుష్‌కాకీ అయిపోతుంటే, రైతులు తమ దయనీయస్థితిని ఎవరికి చెప్పుకోవాలీ? ఒక పక్క వర్షాలు లేక పంటలు పండడమే గగనమైతే, మరో పక్క కరెంట్ కోతలతో మోటార్లు పనిచేయడం లేదు. కొన్నిచోట్ల చివరికి చెంబులతో, బిందెలతో తోటలకు నీళ్ళు పెట్టుకునే దుస్థితి. ఇంతజేసినా, చివరికి గాలొచ్చి ఇలా బీభత్సం చేస్తుంటే, నిమ్మ, మామిడి అంతా తమ కళ్ళముందే నేలరాలిపోతుంటే, రైతు కన్నీళ్ళతో కుప్పకూలిపోతున్నాడు. అయ్యా!..అధికారులూ!..ఎటూ ఎన్నికలైపోయాయి. ఇకనైనా గ్రామాల్లోకి వెళ్లి రైతన్నల అవస్తలు చూడండి. అన్నదాత ఆకలితో అలమటించకుండా, అప్పుల నిప్పుల్లో పడి కాలిపోకుండా చూడండి...!

# గుక్కెడు మంచినీళ్ళకు కూడా కరువేనా?

వేసవి కాలం వచ్చిందంటే చాలు, బోర్లు పనిచేయవు. కుళాయిల్లో నీళ్ళు రావు. చెరువులు, దొరువులు, బావులు అన్నీ ఎండిపోయివుంటాయి కనుక, చుక్క మంచినీరు దొరకదు. జిల్లాలోని అనేక పల్లెప్రాంతాల్లో గుక్కెడు మంచినీరు దొరక్క ప్రజలు పడే బాధలు నరకయాతనగా వుంటున్నాయి. ప్రతి వేసవికీ ఇదే దౌర్భాగ్యం. ముఖ్యంగా ఉదయగిరి, రాపూరు, వెంకటగిరి, వింజమూరు, పొదలకూరు తదితర మెట్ట ప్రాంతాల్లో పరిస్థితి మరింత దయనీయం. రక్షిత మంచినీటి పథకాలు అనేకం గ్రామాల్లో వున్నా అవసరానికి చుక్క నీరు ఇవ్వవు. అవి చెడిపోయి చాలాకాలం అవుతున్నా పట్టించుకునే నాథులు కరువయ్యారు. జిల్లాలోని అనేక మారుమూల పల్లెల్లో, దళిత కాలనీలు, గిరిజన కాలనీల్లో పరిస్థితి మరింత దయనీయంగా వుంది. ఎన్నిసార్లు తమ బాధలు చెప్పుకుంటున్నా అసలు వినేవారే లేరు..అర్చేవారూ తీర్చేవారూ లేరు. వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, ఈ వేసవిలో పరిస్థితి దారుణంగా వుంటుందని అధికారులకు తెలియదా?..కనీసం ప్రజలకు గుక్కెడు మంచినీరు అందించే బాధ్యత లేదా?..అధికారులు, నాయకులు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలి. అనేక గ్రామాల్లో ప్రజలు నిత్యం నిద్ర లేచింది మొదలు, అక్కడి గృహిణులు, మహిళలు బిందెలు, కడవలు చేతపట్టుకుని మైళ్ళ దూరం నడిచివెళ్ళి, ఏ పొలాల్లోనో, వ్యవసాయబోర్ల వద్దనో నీళ్ళు తెచ్చుకోవాలంటే ఎంత అవస్తగా వుంటుందో!.. ప్రజలపై కనీసం కనికరం కూడా లేకపోతే ఎలా?.. పంచాయతీ అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, జిల్లా అధికారులు.. ఇలా ఎందరెందరో వున్నా ఒకసారి కాకపోతే, మరొకసారైనా ప్రజల బాధలు పట్టించుకోకపోతే ఎలా? తీరప్రాంతాల్లో, శివారుప్రాంతాల్లో, గిరిజనవాడల్లో, దళితవాడల్లో, మారుమూల కుగ్రామాల్లో, కొండల కింద వున్న పల్లెల్లో వేలు, లక్షలాదిగా వున్న ప్రజలు ఈ ఎండాకాలంలో మంచినీటి కోసం ఎన్ని అవస్థలు పడుతున్నారో మీరే స్వయంగా వెళ్ళి చూడండి! మంచినీటి వనరులే లేక బాధలు పడే ప్రాంతాలు కొన్ని వుంటే, వనరులు వున్నా, రక్షిత మంచినీటి పథకాలు వున్నా అవి పనిచేయని ప్రాంతాలు కోకొల్లలు.

### ఎన్నాళ్ళీ దౌర్భాగ్యం?



ఈ దౌర్భాగ్యానికి తగ్గట్లు ఉదయగిరి తదితర మెట్ట ప్రాంతాల్లో ఫ్లోరైడ్ నీటితో పడే కష్టాలు చెప్పనలవికాకుండా వున్నాయి. మంచినీటి పథకాల సక్రమ నిర్వహణను పట్టించుకునేవారే కరువైతే ఇక తాగేందుకు గుక్కెడు మంచినీళ్ళెక్కడ దొరుకుతాయి?..కుళాయిలు, చెడిపోయిన మంచినీటి బోర్ల మరమ్మతులకు వున్న నిధులన్నీ ఏమవుతున్నాయి?..ఎప్పటికప్పుడు సభలు-సమావేశాలు, హడావిడి ప్రకటనలే తప్ప ప్రజలకు ఇబ్బందులు తీరేదెప్పుడు? .ఇలా ఎంతకాలం?..దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడిచినా సామాన్యజనం మంచినీటికి కూడా నిత్యం నరకయాతనలు పడాల్సిందేనా?..ఇదేనా మనం సాధించిన అభివృద్ధి?...మా గ్రామంలో మంచినీళ్ళు లేవు మహాప్రభో..అని గొంతెత్తి అరచినా, చివరికి కొన్ని ప్రాంతాల్లో ప్రజలు విసిగిపోయి, ఇక చేసేదేమీలేక ఖాళీ కుండలు, బిందెలతో వీధుల్లోకి వచ్చి ఆవేదనతో ఆందోళనలు చేస్తున్నా..అధికారులు కానీ, ఆయా ప్రాంతాల్లోని నాయకులు కానీ పట్టించుకోకపోతే ఇక ప్రజలకు దిక్కెవరు?. ఈ బాధలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు?...మీరే ఆలోచించండి!

# కళ్యాణ వైభవం...!



నెల్లూరు వాస్తవ్యులు రావి రమేష్‌బాబు - లీల ల కుమారుడు సందీప్ - ఐశ్వర్య (మెదక్ జిల్లా మాచవరం గ్రామ వాస్తవ్యులు పాపినేని ప్రసాదరావు - శ్రీదేవిల కుమార్తెల వివాహం మే 21వ తేదీ నెల్లూరులోని కె.జి.కె కల్యాణ మండపంలో వైభవంగా జరిగింది. నూతన వధూవరులకు 'లాయర్' శుభాభినందనలు.

# తెలంగాణకు మొండి చేయి

పార్లమెంటులో తెలంగాణ బిల్లుకు ఏకపక్షంగా మద్దతు పలికిన భారతీయ జనతాపార్టీ కేంద్రమంత్రి వర్గంలో మాత్రం ఆ రాష్ట్రానికి మొండి చేయిచ్చింది. నరేంద్ర మోదీ కేబినెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ రాష్ట్రం నుండి బీజేపీకి ఒక ఎంపీ మాత్రమే వున్నారు. నిన్నటి ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ నుండి బండారు దత్తాత్రేయ గెలుపొందారు. తెలంగాణలో ఉండే బీజేపీ ఎంపీ ఆయన ఒక్కరే కాబట్టి ఆయనకే మంత్రిపదవి దక్కవచ్చనుకున్నారు. కాని ఆయనకు ఇవ్వలేదు. తెలుగుదేశం నుండి మాల్కాజ్‌గిరి లోక్‌సభకు ఎంపికైన మల్లారెడ్డికి కూడా మంత్రి పదవి ఆశించారు కాని ఆ పార్టీకి ఒక్క మంత్రి పదవితో సరిపెట్టారు కాబట్టి అది అశోక్ గజపతిరాజుకు పోయింది.

ఇక రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణ కంటే కూడా సీమాంధ్ర మీద మోడీకి సానుభూతి ఉంది. ఎన్నికల ప్రచారంలో ఆయన అనేక చోట్ల సీమాంధ్రకు యూపిఏ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని ప్రధానంగా ప్రస్తావించారు. బిడ్డకు పురుడుపోసి తల్లిని చంపేసారంటూ సీమాంధ్ర మీద సానుభూతి వ్యక్తం చేసారు. అలాగే సీమాంధ్రులు కష్టజీవులని, ఎక్కడున్నా సరే కష్టించి అభివృద్ధి చెందుతారనే అభిప్రాయం మోడీలో వుంది. తెలంగాణలో అధికారం కైవసం చేసుకున్న కేసీఆర్ పూర్తి మెజార్టీ తెచ్చుకుని కూడా ఎంఐఎంతో పొత్తు పెట్టుకోవడం తెలంగాణకు శాపంగా మారనుంది. బీజేపీ ఇక్కడ మొదటి నుండి పోరాడేది ఎంఐఎంతోనే! ఆ పార్టీతో పొత్తుపెట్టుకున్న నేపథ్యంలో కేంద్రం నుండి కేసీఆర్‌కు పెద్దగా సహకారం అందకపోవచ్చు.



## వైకాపా త్రిసభ్య కమిటీలో కాకాణి

సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల గెలుపోటములపై సమీక్షించి అధిష్టానానికి నివేదిక సమర్పించేందుకు ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీలో సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డికి చోటు లభించింది. ఈ కమిటీలో ఆయనతో పాటు మాజీమంత్రి తమ్మినేని సీతారాం, మాజీఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌లు సభ్యులుగా ఉన్నారు.

## హరిద్వారం

*- అరుణ దేవిరెడ్డి, బెంగుళూరు*

హరిద్వారం.. హరి'ద్వారం'
లక్షలాదిమంది భక్తుల..పుణ్యధామం
పరమ పావని ఆకాశ గంగ
తెలతెల్లని నురగల వలువలు చుట్టుకుని
గలగలలాడుతూ..సుడులు తిరుగుతూ
వడివడిగా సాగిపోతోంది
మిలమిలలాడే కార్తీక దీపాలతో
భక్తుల విన్నపాలను కూడా
మోసుకువెళ్తోంది...హరిద్వారానికి..
భక్తజనుల సందోహంతో
పూజారుల మంత్రోచ్ఛాటనలతో
పూజాపుష్పాల పరిమళాలతో
పావన భగీరథ తీరం
కళకళలాడుతూ..మెరిసిపోతోంది.
గంగమ్మ తల్లి భక్తులను కటాక్షిస్తోంది
పాప పంకిలాన్ని సైతం
తనలో ఇముడ్చుకుని
భక్తాదులకు పుణ్యఫలాన్ని అందిస్తోంది

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

దివంగత మాజీముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బుధవారం నెల్లూరులో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నర్తకి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంచారు. అన్నదానం, రోగులకు రొట్టెలు, పండ్లు పంచడం చేసారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీమంత్రి టి.రమేష్‌రెడ్డి, తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, కార్పొరేటర్ ఉచ్చి భవనేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

అలాగే పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నూనె మల్లిఖార్జునయాదవ్ ఆధ్వర్యంలో జూబ్లీ ఆసుపత్రిలో బాలింతలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేసారు. తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు అంచల వాణి పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

## వరపుత్రుడు

# వెంకయ్యనాయుడు

- ఒకే పార్టీ..ఒకే సిద్ధాంతం
- ఒకే మాట.. ఒకే బాట
- అదే వెంకయ్య నిబద్ధత



కుటుంబసభ్యులతో వెంకయ్యనాయుడు

కోట్లాదిమంది భారతీయుల గుండెల్లో మహోన్నత నేతగా, వెల్లువెత్తిన ప్రజాభిమానం సాధించిన భారతదేశ 15వ ప్రధాని నరేంద్ర దామోదరదాస్ మోదీ సారధ్యంలోని కొత్త ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా, పట్టణాభివృద్ధి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పదవిని పొందిన భారతీయ జనతాపార్టీ జాతీయనేత ముప్పవరపు వెంకయ్యనాయుడు ఈ జిల్లావాసి కావడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం. దేశ రాజకీయ రంగంలో సింహపురి సీమ కీర్తిబావుటాను రెపరెపలాడిస్తున్న మహానేత వెంకయ్యనాయుడు. గతంలో కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా పనిచేసిన వెంకయ్యనాయుడుకు, ఇప్పుడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ లభించడంతో ఆయనకు పల్లె నుంచి పట్టణానికి ప్రమోషన్ వచ్చినట్లే. దేశవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రత్యేకించి రాష్ట్రంలో ఏర్పాటుకానున్న రాజధాని నిర్మాణానికి, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో సమస్యల సుడి గుండాల్లో కొట్టుమిట్టాడుతున్న పట్టణప్రాంతాల అభ్యున్నతికీ ఆయన వెలుగుబాటలు వేయనున్నారు. అంకితభావంతో, నిబద్ధతతో పనిచేయడం ఆయన నైజం. తొలినుంచి ఒకే పార్టీలో వున్నారు. ఆయన మాట.. బాట.. సిద్ధాంతం అన్నీ ఒక్కటే. పార్టీయే ఆయనకు ఊపిరి. ఆయన శ్వాస-ధ్యాస అంతా పార్టీ ప్రతిష్టపైనే. దేశంలో బిజెపి అగ్రగామి పార్టీగా నిలవాలన్నదే ఆయన ఆకాంక్ష. తనకంటూ పదవి వున్నా, లేకున్నా ఆయనకు పార్టీ అభ్యున్నతే ప్రధానం. ప్రజల సమస్యల సాధన కోసం నిరంతరం పోరాడుతుండడమే ఆయన తత్వం..మనస్తత్వం. ఎంతటి కష్టమైన పనైనా తన వాక్పటిమతో, దృఢ దీక్షతో సాధించగల సామర్థ్యం ఆయనకుంది. రాష్ట్ర విభజన నేపథ్యంలో, ఆయన సీమాంధ్ర ప్రజల అభ్యున్నతి కోసం చివరి వరకూ పోరాడిన విషయం అందరికీ గుర్తుండే వుంటుంది. ప్రత్యేకించి, నెల్లూరుకు చెందిన వెంకయ్యనాయుడు జాతీయస్థాయిలో, బిజెపిలో కీలకపాత్ర పోషిస్తుండడంతో ఈ జిల్లా ప్రగతికి ఇక కొదవ లేనట్లే. గ్రామీణ ప్రాంతంలో జన్మించి, జాతీయనేతగా ఎదిగిన వెంకయ్యనాయుడు విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు పుణికిపుచ్చుకున్నారు. నెల్లూరులోని విఆర్‌కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి, విశాఖ ఆంధ్ర యూనివర్శిటీలో న్యాయశాస్త్రంలో డిగ్రీ సాధించారు. విద్యార్థి రాజకీయాల్లో బావుటా ఎగురవేశారు. ఆ తర్వాత జైఆంధ్ర ఉద్యమంలో పాల్గొన్నారు. 1977లో జనతాపార్టీ యువ విభాగం అధ్యక్షునిగా, ఆ తర్వాత 1980-1983లో బిజెవైఎం జాతీయ ఉపాధ్యక్షునిగా, 1978-1983 ప్రాంతాల్లో శాసనసభ్యునిగా అటు పార్టీలోనూ, ఇటు ప్రజాప్రతినిధిగానూ ఎనలేని సేవలందించారు. తన వాక్పటిమతో అసెంబ్లీ టైగర్‌గా ప్రఖ్యాతి చెందారు. 1985-88లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఆ తర్వాత 1988 నుంచి 1993 దాకా బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎంతో కీలకమైన బాధ్యతలు నిర్వర్తించారు. 1993 నుంచి 2000 దాకా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా మరింత ఉన్నతమైన స్థాయికి ఎదిగారు. 1998లో రాజ్యసభ సభ్యునిగా ఎంపికయ్యారు. 2000వ సంవత్సరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బృహత్తరమైన బాధ్యతలు చేపట్టారు. మళ్ళీ 2002 నుంచి 2004 దాకా బిజెపి జాతీయ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2004లో రాజ్యసభకు మళ్ళీ ఎన్నికయ్యారు. 2005 నుంచి 2006 దాకా బిజెపి ఉపాధ్యక్షునిగా, ఆ తర్వాత 2006 నుంచి పార్టీకి సంబంధించి పలు కమిటీల్లో సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 2009లో పార్లమెంట్, హోంశాఖ వ్యవహారాల స్థాయీ సంఘం ఛైర్మెన్‌గా కూడా వ్యవహరించారు. 2010లో మూడవసారి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఇలా అంచలంచలుగా ఎదుగుతూ, ఎంతో కృషితో పట్టుదలతో ప్రజాభిమానం పొందుతూ రాజకీయరంగంలో రాణిస్తున్నారు. రాష్ట్ర సమస్యల పట్ల, ప్రత్యేకించి ఈ జిల్లా సమస్యల పట్లా మంచి అవగాహన కలిగిన నేత కావడం, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పం వున్న నాయకుడు కావడంతో, వెంకయ్యనాయుడు కేంద్రమంత్రిగా పదవి చేపట్టడంతోనే జిల్లావాసుల్లో హర్షాతిరేకాలు మిన్నంటాయి. మన సంస్కృతి సంప్రదాయాల పట్ల ఆయనకెంతో అభిమానం. పల్లెలన్నా, ప్రగతి అన్నా ఆయనకు మక్కువ ఎక్కువ. అలాంటి ఒక మంచినేత రెండవసారి కేంద్రమంత్రి కావడం జిల్లా ప్రగతికి ఇక రహదారులు వేసినట్లేనని, సింహపురిసీమ ఇక సుందర నందనవనం అవుతుందనీ ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారు.

# సమన్వయానికి మేకపాటి దూరం







ఇటీవల రెండురోజుల పాటు నెల్లూరురూరల్ మండలం కనుపర్తిపాడులోని విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సమన్వయ సమావేశాలకు మేకపాటి కుటుంబం పూర్తిగా దూరంగా ఉండి పోవడం చర్చనీయాంశంగా మారిపోయింది. ఎన్నికలకు ముందు ఎక్కడ కార్యక్రమం జరుగుతున్నా ముందు మేమున్నామంటూ కనిపించే మేకపాటి కుటుంబసభ్యులు విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో వరుసగా రెండురోజులు జరిగిన కార్యక్రమాలకు హాజరు కాలేదు. తొలిరోజు నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లందరినీ సమావేశపరిచారు. తిరుపతి మాజీఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నెల్లూరు లోక్‌సభ సమన్వయకర్త వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో పాటు ఇతర నాయకులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి గాని, ఆత్మకూరు ఎమ్మెల్యే గౌతంరెడ్డి కాని, మాజీఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి కాని ఇటువైపు కూడా చూడలేదు.


ఇటీవల ఇడుపులపాయలో పార్టీ సమీక్షా సమావేశం సందర్భంగా నెల్లూరులో ఓ ముఖ్యనేతకు, మేకపాటి గౌతంకి మధ్య గొడవ జరిగిందని, ఈ విషయంలో జగన్ మేకపాటి వ్యవహారశైలినే తప్పు పట్టాడని అందుకే వీళ్లు నెల్లూరులో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారని సమాచారం.

## పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్ కమిటీలో నెల్లూరీయుడు



రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీసు మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నెల్లూరు జిల్లా పోలీసు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీపతి జయశంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మే 27న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర అసోసియేషన్ ఎన్నికల్లో ఆయన ఎంపిక జరిగింది.






ఆజన్మ బ్రహ్మచారి చెంత

# ప్రేమ రాతలు

## పట్టించుకోని టిటిడి

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రాలలో తిరుమల తిరుపతి దేవస్థానాలు అగ్రస్థానంలో ఉంటాయి. హిందూ సంస్కృతికి తిరుమల ఆధ్యాత్మిక రాజధానిలాంటిది. ఇంతటి పవిత్రక్షేత్రం మన రాష్ట్రంలో ఉండడం మనం చేసుకున్న పుణ్యమే. అయితే ఆ తిరుమల పవిత్రతను కాపాడడంలో ప్రభుత్వాలు, పాలకవర్గాలు, చివరకు భక్తులు కూడా ఎప్పటికప్పుడు వైఫల్యం చెందుతూనే ఉన్నారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరిగింది. శ్రీవారి సన్నిధిలోనే మాంసం, మద్యం వంటివి బయటపడ్డాయి. ఇంకా వెలుగుచూడని అపచారాలెన్నో తిరుమలలో జరుగుతున్నాయి.

ఈ అపచారాలను అరికట్టడానికి టీటీడీ అధికారులు ప్రత్యేకశ్రద్ధ చూపడం లేదు. మనం అలిపిరి నుండి శ్రీవారి సన్నిధి చేరుకునే మార్గంలో వరాహస్వామి, గరుత్మంతుడు, బేడీ ఆంజనేయస్వామి విగ్రహాలను దర్శించుకుంటాం. నడిచి వెళ్లేవారు మోకాళ్ల పర్వతం దాటాక ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సేదతీరుతుంటారు. వాహనాలలో వెళ్ళే వాళ్ళు సైతం ఇక్కడ ఆగి ఆంజనేయస్వామిని దర్శించుకుని పోవడం పరిపాటి.

అయితే ఈ బేడీ ఆంజనేయస్వామి విగ్రహం వద్ద కూడా అపవిత్రత చోటుచేసుకుంటుంది. కొందరు పోకిరిలు ఆంజనేయ విగ్రహం చుట్టూ పిచ్చిరాతలు చెక్కుతున్నారు. ప్రేమికుల పేర్లు వ్రాసుకుంటున్నారు. మొన్న హనుమజ్జయంతి రోజు ఆంజనేయస్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఈ పిచ్చి రాతలు దర్శనమిచ్చాయి. వీటిని చూసి భక్తులు ఆవేదన చెందారు. కనీసం హనుమజ్జయంతి రోజైనా ఈ విగ్రహ మండపానికి రంగులు వేయించకుండా, ఆ పిచ్చిరాతలను అలాగే వుంచిన టీటీడీ అధికారులపై భక్తులు మండి పడుతున్నారు. తిరుమల తిరుపతికి వెళ్ళే భక్తులు కూడా కొండ మీద ఇలాంటి పిచ్చి చేష్టలను మానుకోవాల్సి వుంది. దేవుని సన్నిధికి నిర్మలమైన మనస్సుతో వెళ్ళాలి. అంతేగాని మనసులో పిచ్చిపిచ్చి ఆలోచనలు పెట్టుకుని కాదు. పనికిమాలిన రాతలతో తిరుమల పవిత్రతకు భంగం కలిగించే వారిపట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాల్సి వుంది.

# ఉద్యోగుల ఆపన్నహస్తం



అనంతసాగరం మండలం సంజీవ నగర్‌లోని వికలాంగ గిరిజన కుటుంబానికి నెల్లూరు బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు 12,500 రూపాయల నగదు సాయం అందించారు. కిడ్నీ వ్యాధితో మంచం పట్టిన కొడుకు పెంచలయ్యకు తల్లి లక్ష్మమ్మ కడుపేదరికంలో కూడా సేవలు చేస్తుండడాన్ని తెలుసుకున్న బిఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు వెంటనే స్పందించారు. తలోచెయ్యి వేసి 12,500రూపాయలు పోగేసి ఆ కుటుంబానికిచ్చారు.

బిఎస్‌ఎన్‌ఎల్ టిఆర్‌సి సెక్రటరీ జె.శివనారాయణ, అసిస్టెంట్ సెక్రటరీ మల్లారెడ్డిలు ఆదివారం బాధితులకు స్వయంగా ఆర్థిక సాయం అందజేసారు.



జొన్నవాడలో శ్రీ కామాక్షితాయి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్ళపల్లి అరుణమ్మ, పందిళ్లపల్లి పట్టాభిరామిరెడ్డి

# గూడూరు డివిజన్ వార్తలు

## కుటీరంలో హనుమాన్ చాలీసా పూజలు

గూడూరు మాళవ్యానగర్‌లోని శ్రీరామరక్ష కుటీరంలో హనుమజ్జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం అంకురారోహణం, కలశస్థాపన, గోపూజ, శ్రీరామరక్ష దంపతులు,గురుదేవుల, మాతాపితరుల సుమంగళి పూజలు జరిగాయి. అంతకు ముందు సీతారాముల విగ్రహాలను ప్రత్యేకాలంకరణ చేసి కుటీరంలో నిలిపారు. సాయంత్రం విష్ణుసహస్రనామ పారాయణం, వైభవంగా సీతారామకల్యాణం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కల్యాణాన్ని తిలకించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలను వ్యవస్థాపకులు చిట్టిబాబు, ప్రధానకార్యదర్శి పవన్‌లు పర్యవేక్షించారు. కోటప్రకాష్, కోట సునీల్ ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## భాజపా సంబరాలు

ఢిల్లీలో నరేంద్రమోడీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సమయంలో సోమవారం గూడూరులో భాజపా, తెదేపా పార్టీ నాయకులు సంబరాలు జరిపారు. స్థానిక భాజపా కార్యాలయం నుంచి బాణసంచా పేల్చుకుంటూ తప్పెట్లతో ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా మోడీ కటౌట్‌తో సంగం థియేటర్, ఆసుపత్రి రోడ్డు, గడియారపు స్తంభం పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షుడు కల్లూరు చెంచురెడ్డి, నాయకులు మురళీకృష్ణ, సతీష్‌రెడ్డి, పొనకా శివకుమార్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, రమేష్‌రెడ్డి, గుమ్మడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణం తొలగించాలి

గూడూరు పట్టణ సమీపానున్న గాంధీనగర్ ప్రాంతంలో ఏర్పాటై ఉన్న మద్యం దుకాణాన్ని తొలగించాలని స్థానిక మహిళలు సోమవారం గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తంచేశారు. మద్యం దుకాణం వల్ల మందుబాబులు ఇక్కడే మద్యం సేవించి నిత్యం వివాదాలు సృష్టిస్తున్నారన్నారు. రాత్రింబవళ్ళు మద్యం దొరుకుతుండడంతో మందుబాబుల ఆగడాలు ఎక్కువయ్యాయని వాపోయారు. దీనికి తోడు దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో ఇదే విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితంలేక పోయిందని వివరించారు. అధికారులు స్పందించి మద్యం దుకాణం తొలగింపునకు చర్యలు తీసుకోవాలని వారు అభ్యర్థించారు. అనంతరం ఆర్డీవో శ్రీనివాసరావును కలసి వినతిపత్రం సమర్పించారు.

## వైభవంగా ముగిసిన నాటికల పోటీలు

సినిమాల్లో నటించడం ఎంతో సులువని, అదే నాటికల్లో కష్టమని సినీ నటి కవిత తెలిపారు. గూడూరులోని ఐసీఎస్ రోడ్డులో ఉన్న డీఎన్‌ఆర్ కమ్యూనిటీ హాలు ఆవరణంలో ఉన్న ఓపెన్ ఆడిటోరియంలో సంస్కృతి సమ్మేళనం ఆధ్వర్యాన నాలుగు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటికల పోటీలు గురువారం ప్రారంభమయి ఆదివారంతో ముగిసాయి. ఈ కార్యక్రమానికి నాటికలో ప్రారంభం రోజున ముఖ్య అతిథిగా సినీనటి కవిత హాజరై మాట్లాడుతూ సినిమాలో నాలుగు పదాలు కలిగిన డైలాగ్ చెప్పేందుకు రెండు మూడు టేకులు తీసుకున్న వారెందరో ఉన్నారన్నారు. వారంతా ఇప్పుడు గొప్ప



జ్యోతిప్రకాశనం చేస్తున్న సినీనటి కవిత



విలేకర్లతో మాట్లాడుతున్న చంద్రమోహన్

నటులుగా ఎదిగారని చెప్పారు. గూడూరులో 60ఏళ్ళుగా, సంస్కృతి సమ్మేళనం నిర్విఘ్నంగా కార్యక్రమాలు కొనసాగించడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా ఆ సమ్మేళనం అధ్యక్షుడు సిద్దారెడ్డి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాటికల ద్వారా ప్రజా చైతన్యం తేవాలన్న ఉద్దేశ్యంతో 60ఏళ్ల క్రితం సంస్కృతి సమ్మేళనాన్ని స్థాపించామన్నారు. ఆ సమ్మేళనం వ్యవస్థాపక అధ్యక్షులు సుబ్బరామిరెడ్డి, నాటక విభాగ వ్యవహారకర్త జానా శివయ్య, కార్యదర్శి కె.మునిగిరిష్ పురపాలక సంఘ చైర్పర్సన్ అభ్యర్థిని పొనకా దేవసేన, సోమిశెట్టి చెంచురామయ్య, కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు. కాగా ఆదివారం నాటికల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీనటుడు చంద్రమోహన్ హాజరయ్యారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనకు నచ్చిన సినిమా ప్రజలకు నచ్చదని అన్నారు. 1966లో సినిమారంగంలో ప్రవేశించానని ఎన్నో చలనచిత్రాలలో నటించానని అన్నారు. రంగులరాట్నం, సిరిసిరిమువ్వ, పదహారేళ్ల వయస్సు, కలికాలంవంటి సినిమాల్లో నటించానని అవి ఎంతో పేరు తెచ్చిందని అన్నారు. ప్రస్తుత సినీ పరిశ్రమలో వాతావరణం కలుషితమైందన్నారు. నటనే నా జీవితం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా చిత్రాల్లో నటిస్తున్నానన్నారు.

## ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

గూడూరు పట్టణం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఉజ్వల క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ శ్రీనివాసులు ఆధ్వర్యాన మండలస్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. పోటీల్లో సోమవారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో డెవిల్ బాయ్స్ పై ఐసీఎస్ రోడ్డు లెవెన్స్ విజయం సాధించింది. మధ్యాహ్నం బళ్లారి బుల్డోజర్స్‌పై ఏపీసీ జట్టు విజయం సాధించింది.

## తాళమ్మకు పొంగళ్లు

గూడూరు గ్రామదేవత తాళమ్మకు భక్తులు ఆదివారం పొంగళ్లు పెట్టి పూజలు నిర్వహించారు. ఆదివారం పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వేదమంత్రోచ్ఛారణాల మధ్య శాస్త్రోక్తంగా పూజలు జరిగాయి. కుంకుమార్చన పూజతో పాటు కాటమయ్య గంగమ్మతల్లికి కూడా పూజలు జరిగాయి. అనంతరం భక్తులు పొంగళ్లు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# శుభాకాంక్షలు



ప్రగతి సాధకుడు, ప్రజా నాయకుడు,
అనితరసాధ్యుడు, అసామాన్యుడు

**శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు గారు**

కేంద్ర పట్టణాభివృద్ధి, పార్లమెంటరీ వ్యవహారాలు,
పట్టణ పేదరిక నిర్మూలన మరియు గృహ నిర్మాణ శాఖల మంత్రిగా
బాధ్యతలు చేపట్టిన శుభతరుణంలో నా శుభాకాంక్షలు.

**అనపల్లి అశోక్‌రెడ్డి**
కోవూరు.

Edited, Published, Printed & owned by **THUNGA SIVAPRABHATH REDDY**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Printed & Published at **Roopa Graphics**, Plot no:1&2, Main Road, Magunta Layout, NELLORE-524003. Ph:2323485. Editor-**THUNGA SIVAPRABHATH REDDY,** Executive Editor-**G.SREENIVASULU REDDY**.